దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 148 | ది. 13-8-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 148 | Date : 13-8-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |

# మహిళల ఉచిత బస్సు ప్రయాణం 'స్త్రీ శక్తి'కి సర్వ సిద్ధం

## ఆగస్ట్ 15న ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- రద్దీ నిర్వహణ, మర్యాదపూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యం
- ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడండి.
- ఆటో డ్రైవర్లకు సాయంపైనా సమగ్ర అధ్యయనం
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి ఆదేశం



**అమరావతి,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థ్యం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేయాలని సీఎం నిర్దేశించారు. సర్వీస్ జెట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు.

**సమస్యలు వెంటనే పరిష్కరించేలా...:** 'ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీసీబస్‌లో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్లలో అందుబాటులో ఉండాలి.

**బ్రేక్ డౌన్లు తలెత్తకుండా:** రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ కూడా 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

# భారీ అప్పుల ఊబిలో తెలంగాణ

- కేంద్ర ఆర్థిక శాఖ గణాంకాలలో తెలంగాణ అప్పులు బయటపెట్టిన కేంద్రం
- మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం.

**హైదరాబాద్,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** తెలంగాణ దశాబ్ద కాలంలోనే భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. లోక్‌సభలో వెల్లడైన వివరాల ప్రకారం.. 2024 మార్చి 31 నాటికి రాష్ట్ర అప్పులు ఏకంగా రూ. 3,50,520.39 కోట్లకు చేరుకున్నాయి. ఈ పరిస్థితి రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలకు దారితీస్తోంది.

పదేళ్లలో ఐదు రెట్లు పెరిగిన అప్పులు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి ఆర్థిక సంవత్సరం 2014-15లో రాష్ట్ర అప్పులు కేవలం రూ. 69,603.87 కోట్లుగా ఉన్నాయి. కానీ, 2023-24 నాటికి ఈ అప్పులు ఐదు రెట్లు పెరిగి రూ. 3,14,545 కోట్లకు చేరుకున్నాయి. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఈ అప్పుల పెరుగుదల జరిగిందని, దీనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో తీసుకున్న అప్పుల వినియోగం, పారదర్శకతపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

**ఆస్తుల పెరుగుదల.. కానీ ఆందోళనకరమైన నిష్పత్తి..** అప్పులతో పాటు రాష్ట్ర ఆస్తులు కూడా పెరిగాయనేది వాస్తవం. 2014-15లో రూ. 83,142.68 కోట్లుగా ఉన్న ఆస్తుల విలువ 2023-24 నాటికి రూ. 4,15,099.69 కోట్లకు చేరింది. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన వల్ల ఇది సాధ్యమైంది. అయితే, అప్పుల పెరుగుదల వేగంతో పోలిస్తే ఆస్తుల పెరుగుదల నిష్పత్తి ఆందోళనకరంగా ఉంది. ఇది ఆర్థిక స్థిరత్వంపై సందేహాలను రేకెత్తిస్తోంది.

**భవిష్యత్తు సవాళ్లు, పరిష్కార మార్గాలు..** పెరిగిన అప్పులను తిరిగి చెల్లించాల్సిన భారం, వాటిపై వడ్డీలు భవిష్యత్తులో రాష్ట్ర బడ్జెట్‌పై తీవ్ర ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. నిపుణుల అభిప్రాయం



ప్రకారం, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కఠినమైన ఆర్థిక నియంత్రణలు పాటించాలి. ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు, అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవాలి. ముఖ్యంగా, అప్పులను ఉత్పాదక రంగాలు, దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే ప్రాజెక్టుల్లో మాత్రమే పెట్టుబడి పెట్టడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టే అవకాశం ఉంటుంది. లేకపోతే, అప్పుల భారం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరిచే ప్రమాదం ఉంది. కేంద్రం వెల్లడించిన ఈ గణాంకాలు తెలంగాణ ఆర్థిక స్థితిపై కొత్త చర్చలకు తెరలేపాయి. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం అప్పుల నిర్వహణలో ఎలాంటి విధానాలను అనుసరిస్తుందో వేచి చూడాలి.మొత్తానికి, కేంద్రం వెల్లడి చేసిన ఈ గణాంకాలు తెలంగాణ ఆర్థిక స్థితిగతులపై రాజకీయ, ప్రజాస్వామ్య వర్గాల్లో కొత్త చర్చలకు దారితీశాయి. అప్పుల నిర్వహణలో భవిష్యత్ దిశ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి కీలకమవుతుంది.

# తీవ్ర ఉద్రిక్తతల నడుమ... ముగిసిన పోలింగ్

- ఒంటిమిట్ట పోలింగ్ కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత
- జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి సహా నేతలు కేంద్రంలోకి చొరబాటు
- పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు, ఆందోళనకారుల చెదరగొట్టారు
- రెండు నియోజకవర్గాల్లోనూ టీడీపీ, వైసీపీ మధ్య హొరాహొరీ పోరు



**కడప,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మంగళవారం జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో నిలబడి ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాలు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే పులివెందులలో 71.36 శాతం, ఒంటిమిట్టలో 66.39 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఉప ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లోనూ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య గట్టి పోటీ కనిపించింది. పులివెందులలో టీడీపీ తరఫున బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి, వైసీపీ తరఫున హేమంత్‌రెడ్డి ప్రధాన అభ్యర్థులుగా బరిలో నిలిచారు. ఒంటిమిట్టలో టీడీపీ నుంచి ముద్దు కృష్ణారెడ్డి, వైసీపీ నుంచి ఇరగం రెడ్డి పోటీ పడ్డారు. రెండు చోట్లా మొత్తం 11 మంది చొప్పున అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కాగా, ఒంటిమిట్టలో పోలింగ్ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేనమామ కె. రవీంద్రనాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారు పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న బారికేడ్లు, కుర్చీలను తోసివేయడంతో అక్కడ గందరగోళం చెలరేగింది. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వైసీపీ నేతలను చెదరగొట్టి, పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.

# వైసీపీ 26...టీడీపీ కూటమి 32



**విజయవాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఏపీ విభజన తరువాత ఏపీ 13 ఉమ్మడి జిల్లాతోనే విడిపోయింది. అంతకు ముందు 1953లో ఉమ్మడి మద్రాస్ నుంచి ఆంధ్ర రాష్ట్రం విడిపోయినప్పుడు ఉన్నవి 11 జిల్లాలే, అంటే అరవై ఏళ్ళ కాలంలో ఏపీలో కేవలం రెండు జిల్లాలే కొత్తగా ఏర్పడ్డాయి అన్న మాట. అవి 1972లో ప్రకాశం జిల్లా. ఇది గుంటూరు నుంచి వేరు పడి ఏర్పాటు అయింది. అలాగే 1978లో విజయనగరం జిల్లా. ఇది విశాఖపట్నం నుంచి వేరుపడి ఏర్పాటు అయింది. అయితే 2014 నుంచి 2019 మధ్య తెలంగాణాలో ఉన్న పది జిల్లాలు కాస్తా 33 అయ్యాయి. కానీ ఏపీలో మాత్రం అలాగే ఉంచేశారు.

**వైసీపీ ముద్ర అది :** అయితే వైసీపీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దాని ప్రకారం ఉమ్మడి పదమూడు జిల్లాలను 26 జిల్లాలుగా చేసింది. దీనిని ప్రాతిపదిక ఏమిటి అంటే ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా మార్చడం. ఇందులో వెసులుబాటు ఉంది కానీ చాలా చోట్ల ప్రాంతీయ సెంటిమెంట్లకు సరైన న్యాయం అయితే జరగలేదని విమర్శలు పెద్దగా వచ్చాయి. అంతే కాదు జిల్లా కేంద్రాల ఎంపిక కూడా కొన్ని చోట్ల వివాదం అయింది. మరి కొన్ని కొత్త జిల్లాల డిమాండ్లు అలా పక్కన పెట్టేశారని కూడా ఆరోపణలు ఉన్నాయి.

**కూటమి హామీతో..** అయితే టీడీపీ కూటమి తాము అధికారంలోకి వస్తే కనుక ఈ లోపాలను అన్నీ సవరిస్తామని అంతే కాకుండా జిల్లాల ప్రజల సెంటిమెంట్ ని గౌరవిస్తామని హామీ ఇచ్చింది. అవసరమైన చోట కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసింది. ఇపుడు టీడీపీ కూటమి ఆ ప్రక్రియను స్టార్ట్ చేసింది. వైసీపీకి కొత్త జిల్లాల ఏర్పాటు క్రెడిట్ ఉంది. ఆ ముద్రను మార్చి మరీ తనదైన కొత్త ముద్ర బలంగా వేసుకోవాలని టీడీపీ కూటమి చూస్తోంది.

**కొత్తగా ఆరు జిల్లాలతో :** వైసీపీ లెక్కకు కొత్తగా ఆరు జిల్లాలను చేర్చి, సరికొత్తగా ఏపీ రూపురేఖలను మారుస్తోంది. దాంతో 32 రెండు జిల్లాలు ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయి. అలా ఏపీలో తనదైన తీరులో కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలన్నది కూటమి ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తోంది. దాంతో పాటు ప్రజల సెంటిమెంట్ ని గౌరవించడం ద్వారా అందరికీ న్యాయం చేశామని చెప్పుకోవాలని చూస్తోంది అంటున్నారు.

**కొత్త జిల్లాలు ఇవే...** ఏపీలో ప్రస్తుతం ప్రచారంలో ఉన్న దానిని బట్టి చూస్తే కొత్త, పాత కలిపి జిల్లాల లిస్ట్ ఈ విధంగా ఉంది. పలాస జిల్లా, శ్రీకాకుళం జిల్లా, మన్యం జిల్లా, విజయనగరం జిల్లా, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లా, క్రిష్ణా జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, అమరావతి జిల్లా, గుంటూరు జిల్లా, బాపట్ల జిల్లా, పల్నాడు జిల్లా, మార్కాపురం జిల్లా, ప్రకాశం జిల్లా, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా, గూడూరు జిల్లా, శ్రీ బాలాజీ జిల్లా, చిత్తూరు జిల్లా, మదనపల్లె జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా, ఆదోని జిల్లా, కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లా, వైఎస్సార్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లాగా ఏర్పాటు చేయబోతున్నారు అని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతోంది.

# ఏపీలో 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

**అమరావతి,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసింది. ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన నేతలకు తగిన గుర్తింపునిస్తూ, వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఈ మేరకు 31 మందితో కూడిన జాబితాను ప్రభుత్వం మంగళవారం అధికారికంగా విడుదల చేసింది. సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ ఈ నియామకాలు చేపట్టడం గమనార్హం. ఈ పదవుల కేటాయింపులో ప్రభుత్వం బీసీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించింది. మొత్తం 31 పోస్టులలో 17 పదవులను బీసీలకే కేటాయించి సామాజిక న్యాయం పట్ల తమ నిబద్ధతను చాటుకుంది. వీరితో పాటు ఓసీ వర్గానికి 6, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, మైనార్టీలకు 2 చొప్పున పదవులను కేటాయించారు. ఈ నియామకాల ద్వారా అన్ని వర్గాలకు సమ ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నం చేసినట్లు స్పష్టమవుతోంది.

# రెడ్ బుక్ తేడా కొడుతోందని టీడీపీ గ్రహించిందా ?

- ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌బుక్‌కు రెడ్ సిగ్నల్ పడిందా..?
- తాత్కాలికంగానైనా.. ఆ పుస్తకాన్ని ఫోల్డ్ చేసి పక్కపడేస్తే బెటరని టీడీపీ అధిష్టానం భావిస్తోందా..?
- బయటి నుంచి ఫీడ్‌బ్యాక్ కూడా అలాగే వచ్చిందా?
- అధికార పార్టీ ఎందుకు ఆ దిశగా ఆలోచిస్తోంది?
- రెడ్‌బుక్ టార్గెట్ పూర్తయిందా?
- లేక అంతకు మించిన కారణాలు ఇంకేమైనా ఉన్నాయా?
- టీడీపీ పెద్దలు ఎందుకు పునరాలోచనలో పడ్డారు?



**అమరావతి, ఆగష్టు 12 (వార్తాప్రభ) :** రెడ్‌బుక్ .. ఏపీలో 2024 అసెంబ్లీ ఎన్నికల్ని ఓ ఊపు ఊపేసిన సబ్జెక్ట్. అప్పట్లో ఆ పేరే ఒక పొలిటికల్ సంచలనం అయింది. అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ టీడీపీ లీడర్స్, కేడర్‌ని విపరీతంగా వేధిస్తోందని, అలా చేసిన వాళ్లందరి పేర్లు నోట్ చేసుకుంటున్నానంటూ.. రెడ్‌బుక్ చూపించారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్. అందరి బాకీలు వడ్డీతో సహా తీర్చేస్తామని కూడా అప్పట్లో చెప్పారాయన. ఇక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయినాసరే.. రెడ్‌బుక్ పేరు మోత మోగిపోతోంది. లోకేష్ అందులో నిజంగానే పేర్లు రాసుకున్నారా? ముందు చెప్పినట్టుగానే.. తాము పవర్‌లోకి వచ్చాక నాడు నోట్ చేసుకున్నవాళ్ళ పని పడుతున్నారా..? అన్న సంగతి పక్కనబెడితే.. ఇప్పుడు టీడీపీ కంటే... వైసీపీ వాళ్ళ నోటి నుంచి ఆ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ప్రతిపక్ష నాయకుల్ని విచ్చలవిడిగా అరెస్ట్‌లు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు వైసీపీ నాయకులు.. వాటి డోస్ కాస్త పెరుగుతున్న క్రమంలో.. కేవలం చట్టాన్ని ఉల్లంఘించిన వారి కోసమే రెడ్‌బుక్ అని కూడా క్లారిటీ ఇచ్చేశారు మంత్రి లోకేష్. అయినా సరే.. వైసీపీ నేతలు మాత్రం ఎక్కడా తగ్గడం లేదు. సందర్భం వచ్చిన ప్రతిసారి.. రెడ్‌బుక్ రాజ్యాంగం అన్న పదాన్ని వాడుతూనే ఉన్నారు. ఆ పేరుతో కేవలం కక్ష సాధింపు రాజకీయాలు నడిపిస్తున్నారంటూ విస్తృత ప్రచారం చేస్తోంది ఫ్యాన్ పార్టీ. అటు టీడీపీ కూడా మొదట్లో ఈ ప్రచారాన్ని లైట్ తీసుకున్నా.. మెల్లిగా ఇది ఎక్కడో తేడా కొడుతున్నట్టు గ్రహించిందట. అందుకే రెడ్‌బుక్‌కు రెడ్ సిగ్నల్ వేస్తేనే మంచిదని అనుకుంటున్నట్టు సమాచారం. అధికారంలోకి వచ్చిన కొత్తల్లో దీని గురించి తరచూ ప్రస్తావించిన లోకేష్.. ఈ మధ్య కాలంలో తన ప్రసంగాల్లో ఎక్కడా ఆ పదాన్ని వాడటంలేదు. దీంతో ఇక ఆయన దాన్ని పక్కన పెట్టినట్టు అర్థమవుతోందని అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు. అయిన దానికి, కాని దానికి ఆ పేరు వాడటం వల్ల నష్టం జరగడం మొదలైనట్టు గ్రహించిందట టీడీపీ అధిష్టానం. రాష్ట్రం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో.. శక్తికి మించి అభివృద్ధి చేస్తున్నా.. సరిగా చెప్పుకోలేకపోతున్నామని, అదే సమయంలో పాత తప్పులకు సంబంధించి ఎవరన్నా వైసీపీ నేతల్ని అరెస్ట్ చేస్తే ..వాళ్ళు రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారన్నది టీడీపీ నేతల అభిప్రాయంగా తెలుస్తోంది. అందుకే రెడ్‌బుక్‌ని కొన్నాళ్ళు క్లోజ్ చేసి ఉంచాలనుకుంటున్నట్టు చెప్పుకుంటున్నాయి టీడీపీ వర్గాలు. పదే పదే.. రెడ్ బుక్ రెడ్‌బుక్ అంటే.. జనంలో కూడా నెగెటివ్ ఫీలింగ్స్ పెరుగుతున్నాయన్న ఫీడ్‌బ్యాక్ కూడా వచ్చిందట.

**ఏ కారణంతో ప్రతిపక్ష నేతల అరెస్ట్ జరిగినా..** అది రెడ్‌బుక్ ప్రకారమేనన్న ఫీలింగ్ ప్రజల్లో వచ్చిందని, ఇది మరింత పెరిగితే%ా% పార్టీకి ఇబ్బంది కావచ్చన్న హెచ్చరికలు కూడా రావడంతో.. ఇక కొన్నాళ్లు ఆ పదాన్నే పలక కూడదని పార్టీ నేతలు డిసైడైనట్టు సమాచారం. టీడీపీ వర్గాలతో పాటు కొంత మంది మంత్రులు, అధికారుల్లో కూడా దీని మీద చర్చ జరుగుతున్నట్టు తెలిసింది. ఒకటికి పది సార్లు ఆ మాట మాట్లాడ్డం వల్ల జనంలో నెగెటివ్ ఫీలింగ్ కలుగుతోందని భావిస్తున్నాయట టీడీపీ వర్గాలు. అందుకే కొన్నాళ్ళు దాన్ని పక్కన పడేసి కేవలం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం మీద మాత్రమే జనంలో చర్చ జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుందన్నది పార్టీలో ఎక్కువ మంది అభిప్రాయంగా చెబుతున్నారు. కానీ..ఆ అభిప్రాయాన్ని ధైర్యంగా ఎవరూ బయటికి చెప్పలేకపోతున్నారట. అదే సమయంలో లోకేష్ కూడా.. ఆ ప్రస్తావన తగ్గించేయడంతో అంతా మన మంచికే అనుకుంటున్నట్టు సమాచారం. మొత్తం మీద ప్రస్తుత పరిస్థితులు, నేతల అభిప్రాయాలను గమనిస్తుంటే.. తాత్కాలికంగానైనా రెడ్‌బుక్‌ను ఫోల్డ్‌చేసి పక్కన పెట్టారన్నది రాజకీయ వర్గాల అభిప్రాయం.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..

# ఏపీలో దంచికొట్టనున్న వానలు



**అమరావతి,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో రేపు ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నేడు 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ ప్రకారం.. బంగాళాఖాతంలో రేపు అల్పపీడనం ఏర్పడనుంది. ఇది మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని, శనివారం నాటికి తీరం దాటవచ్చని పేర్కొంది. దీని ప్రభావంతో రేపటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించి, రేపటి నుంచి శుక్రవారం వరకు కోస్తాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదవుతాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం నుంచి నిన్న ఉదయం వరకు వైఎస్సార్, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, చిత్తూరు, ఎన్టీఆర్, తిరుపతి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వానలు పడ్డాయి. నిన్న కూడా పల్నాడు, తూర్పుగోదావరి, గుంటూరు, ప్రకాశం, కృష్ణా, బాపట్ల సహా పలు జిల్లాల్లో వర్షాలు నమోదయ్యాయి.

## కలియుగ శైవధామం లో ప్రత్యేక పూజలు వైసీపీ ఇన్చార్జి నల్లగట్ల



విస్సన్నపేట,ఆగష్టు 12 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో శ్రీ ఉమాదేవి సమేత అంకేశ్వర స్వామి వారి ఆలయంలో శివ పరివార ప్రమద గణముల శిఖర పునః ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలలో తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, దామోదర రెడ్డి, రామచంద్రారెడ్డి, పుట్రేల సర్పంచ్ స్వాతి, మాజీ సర్పంచ్ ఎల్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## కలగర ఆయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో మండల తాసిల్దార్

- కే లక్ష్మీ కళ్యాణి



విస్సన్నపేట,ఆగష్టు 12 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పతంజలి ఫుడ్స్ కంపెనీ వారి సౌజన్యంతో ఆయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కే లక్ష్మీ కళ్యాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ ఆయిల్పామ్ మొక్కలు ఫ్రీగా ఇవ్వడంతోపాటు రాయితీ 29000 రూపాయలు సంస్థ అందిస్తుందని ఎరువుల సంబంధించి 5250 రూపాయలు రైతన్నల ఖాతాలో జమ చేయటం జరుగుతుంది చెప్పారు. 4 సంవత్సరాలు 52 50 రూపాయలు అంతర్ పంట వేసుకునే విధంగా ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు. 2023-24 సంవత్సరానికి రాయితీ 40 శాతం జమ అయ్యాయని 2024- 25 కు సంబంధించి నవంబర్ వరకు వేసిన మొక్కలకు కూడా రాయితీ వారి వారి బ్యాంకు ఖాతాలకు జమాయినట్టు జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి తెలియజేశారు. ఉద్యాన అధికారి బి నరేంద్ర కుమార్, గ్రామ రైతు సేవ కేంద్రం వి ఎ ఎ లు ,వి హెచ్ ఎ లు, పతంజలి ఫుడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 4,096.35 టన్నుల యూరియా సరఫరా..

- యూరియా కొరత సమస్య రాకుండా ప్రయత్నం చేస్తున్నాం: ఎమ్మెల్యే బుద్ధప్రసాద్.



అవనిగడ్డ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : నియోజకవర్గంలో రైతుల కోసం ఇప్పటికి 4,096.35 టన్నుల యూరియా సరఫరా జరిగిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం నుంచి యూరియా సరఫరా తగినంత రావలసి ఉందని, వచ్చిన దానిలో రైతుల అవసరాలకు తగిన స్థాయిలో యూరియా సరఫరా క్రమపద్ధతిలో చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజనులో నియోజకవర్గంలో రైతులు 33,525 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, ప్రైవేట్ దుకాణాలకు 4,096.35 టన్నుల యూరియా సరఫరా జరిగిందని తెలిపారు. చల్లపల్లి మండలానికి 4,918 హెక్టార్ల రైతులకు ఇప్పటికే 832.75 టన్నులు, ఘంటసాల మండలానికి 7,757 హెక్టార్ల రైతులకు 846.10 టన్నులు, మోపిదేవి మండలానికి 4,331 హెక్టార్ల రైతులకు 576.7 టన్నుల యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు. నాగాయలంక మండలానికి 6,806 హెక్టార్ల రైతులకు 859.6 టన్నులు, కోడూరు మండలానికి 7,002 హెక్టార్ల రైతులకు 785.00 టన్నులు, అవనిగడ్డ మండలానికి 2,711 హెక్టార్ల రైతుల కోసం 196.2 టన్నుల యూరియా సరఫరా చేసినట్లు వివరించారు. నియోజకవర్గంలో ఇంకా రైతులకు యూరియా అవసరమున్నా గుర్తించి ఆయా గ్రామాల రైతుల అవసరాలకు తగిన యూరియా సరఫరా చేయించే ప్రయత్నంలో ఉన్నామని తెలిపారు. వచ్చిన యూరియా పక్క దారి పట్టించకుండా రైతులకు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

## రత్నం వందేమాతరం మూవీ ఊర్వసి ఓటిటి రిలీజ్ కు సిద్ధం




విస్సన్నపేట,ఆగష్టు 12 (వార్తాప్రభ) : రత్నం వందేమాతరం సందేశాత్మక చిత్రం గ్రామీణ వాతావరణం లో జమీందారీ వ్యవస్థ లో కులమత రాజకీయాలు కక్షలు కార్పన్యాలు నిర్మూలించేందుకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించే లక్ష్యంగా కనువిప్పు కలిగించే( అందాల నటుడు శోభన్ బాబు మేనల్లుడు) రాజా లెక్చరర్ పాత్రను తీర్చిదిద్దడం జరిగిందని డైరెక్టర్ బివి రత్నం మీడియా సమావేశంలో తెలియజేశారు. ఊర్వశి ఓటిటి ద్వారా ఆగష్టు 15వ తేదీన విడుదల చేస్తున్నామన్నారు.

# వికసిత్ భారత్‌కు విలువైన మానవ వనరులు కీలకం

- విద్యార్థుల మేధస్సు వికసించేలా ప్రోత్సహించాలి
- సృజనాత్మక ఆలోచనలు చేసేలా అవకాశాలు సృష్టించాలి
- సమస్య పరిష్కార నైపుణ్యాలూ పెంపొందించడం ముఖ్యం
- హ్యూమన్ క్యాపిటల్ ఫర్ వికసిత్ భారత్ వర్క్‌షాప్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ, ఆగష్టు 12 (వార్తాప్రభ) : వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి అద్భుత మేధో సంపత్తితో పాటు విలువైన మానవ వనరులు కీలకమని.. ఈ నేపథ్యంలో భావి భారత పౌరులైన చిన్నారుల సమగ్రాభివృద్ధికి సరైన ప్రణాళికలతో సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం నగరంలోని మేరీస్ స్టెల్లా కళాశాల సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో హ్యూమన్ క్యాపిటల్ ఫర్ వికసిత్ భారత్ (స్కూలింగ్: బిల్డింగ్ బ్లాక్స్)పై ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. సమన్వయ శాఖల అధికారులు, మండల విద్యాధికారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు తదితరులు హాజరైన ఈ వర్క్‌షాప్‌నకు కలెక్టర్ లక్ష్మీశ హాజరై వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేందుకు భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. 2047 నాటికి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచం ముందు నిలబెట్టాలనే గొప్ప లక్ష్యంతో రూపొందిన వికసిత్ భారత్ దార్శనికత లక్ష్యాలను సాధించేందుకు అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి అవసరమని.. మనం ఏది సాధించాలన్నా సమర్థమైన మానవ వనరులే కీలకమని.. ఈ నేపథ్యంలో మనం ఇప్పుడు అమలు చేస్తున్న విద్యా ప్రణాళికలకు కొత్త అంశాలను జోడిస్తూ ముందుకెళ్లాల్సిన అవసరముందన్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యా ప్రణాళికలను బలోపేతం చేసేందుకు చర్చల ద్వారా వినూత్న ఆలోచనలతో స్థానికంగా అమలుచేయగల వ్యూహాలను రూపొందించేందుకు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన మెరుగైన ఆలోచనలతో నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ ఆలోచనలే అత్యుత్తమ విధానాల రూపకల్పనకు ఉపయోగపడతాయన్నారు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, కొత్త తరం అంతరిక్ష సాంకేతికత.. ఇలా ప్రపంచ విజ్ఞానం వడివడిగా ముందుకెళ్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లు విద్యార్థులను సన్నద్ధం చేయాల్సిన అవసరముందన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, సమస్యలకు కొత్త పరిష్కారాలను ఆవిష్కరించేందుకు విద్యార్థుల్లో అప్లికేషన్‌తో సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించాల్సిన అవసరముందన్నారు. శారీరకంగానే కాకుండా మానసికంగానూ దృఢంగా ఉండేలా సహపాఠ్య ప్రణాళికలను అమలుచేయాలన్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా పాఠశాల స్థాయిలో ప్రస్తుత సవాళ్లు, కమ్యూనిటీ భాగస్వామ్యం, సమానత, మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయులకు నైపుణ్యాలు పెంపు, డిజిటల్ పాఠ్య ప్రణాళిక, సమాచార సాంకేతిక వినియోగంపై బృంద చర్చలు జరిగాయి. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం-బొర్రా కిరణ్

- రాహుల్ గాంధీ తో పాటు విపక్ష నేతలను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ మైలవరంలో కాంగ్రెస్ నాయకులు నిరసన




మైలవరం,ఆగష్టు 12 (వార్తాప్రభ) : భారతీయుడి పవిత్రమైన ఓటు హక్కు వ్యవస్థను కాపాడాలని ఢిల్లీ లో ఈ నెల 11 వ తేదీ ఉద్యమిస్తున్న లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని,ఇండియా కూటమి నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు.లోక్ సభ విపక్ష నేతల అరెస్ట్ ను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలో నిరసన తెలిపారు.ముందుగా నూజివీడు రోడ్డులోని మహాత్మా గాంధీ మరియు పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బుర్ర కిరణ్ మాట్లాడుతూ దొంగ ఓట్లతో బీజేపీ దాని మిత్రపక్ష ఎన్డీఏ (NDA) కూటమి గద్దెనెక్కాయని ఆరోపించారు.ఎన్నికలపై లేవనెత్తిన సందేహాలు,ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ బదిలీవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో గత సార్వత్రిక ఎన్నికలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన అనేక సందేహాలు, ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ సమాధానం ఇవ్వ కపోగా రాహుల్ గాంధీని అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు.రాజ్యాంగం మనకు ఇచ్చిన పవిత్రమైన ఓటు బీజేపీ అధికార దాహానికి బలి అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దొడ్డిదారిన గెలిచేందుకు బీజేపీ ఎన్నికల కమిషన్ ను కలుషితం చేయడం బాధాకరమన్నారు. స్వతంత్ర వ్యవస్థ బీజేపీ చేతుల్లో కీలుబొమ్మగా మారిందని దుయ్యబట్టారు.ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ సవివరమైన ప్రజెంటేషన్ ద్వారా లేవనెత్తిన సందేహాలకు ఈసీ సమాధానం ఇవ్వలేదన్నారు.ఎన్నికల సంఘం (ఈసీ) అవకతవకలకు పాల్పడినట్లు గత కొద్ది రోజులుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గణాంకాలతో ఆధారాలు చూపిస్తే ఎన్నికల సంఘం ఇంతవరకు సమాధానం చెప్పలేదని బొర్రా కిరణ్ పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యవస్థయిన ఈసీ ప్రజలందరికీ జవాబుదారీగా ఉండాల్సిందిపోయి ప్రజలకు వ్యతిరేకంగా ఎన్డీఏ కూటమికి అనుకూలంగా పనిచేస్తోందన్నారు.ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ఈసీ పనిచేయాలని కోరారు.దొంగ ఓట్లు, ఈవీఎం ట్యాంపరింగ్లతోనే ఎన్డీఏ కూటమి గద్దెనెక్కిందని,వచ్చే ఎన్నికలు బ్యాలెట్ పేపర్ తోనే నిర్వహించాలని బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం రామకృష్ణ,చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు,దోసపాటి గిరి కుమార్,దూరు రవికుమార్ మసనం సుధాకర్,అన్నవరపు దుర్గారావు,చల్లగుండ్ల ఆంజనేయులు,అక్కల ప్రసాద్,రాగాల రాము ,చెరుకు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్ ఒడిషా రాష్టం విభాగం ఏర్పాటు....

- శిక్షక్ సేవాదళ్ పేరు తో ఒడిషా రాష్టం లో ఏర్పాటు....
- జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్ గా మారుతున్న ఉపాధ్యాయ సేవా దళ్.....
- ఒడిషా రాష్టం కన్వీనర్ గా పీ. సీతా మహా లక్ష్మి ఎంపిక.......
- ఉపాధ్యాయ సేవాదళ్ వ్యవస్థాపకులు డాక్టర్ డి శ్రీనివాస్ వెల్లడి




విజయవాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యా ప్రమాణాల అభ్యున్నతి ఆశయంగా ఏర్పాటు చేయబడిన "ఉపాధ్యాయ సేవాదళ్‌లి గత 13 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో విద్యా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని ఈ సేవాదళ్ కార్యక్రమాల పట్ల వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఉపాధ్యాయులు ఆకర్షితులవుతున్నారని త్వరలో జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్ ఏర్పాటు చేస్తున్నామని ఉపాధ్యాయ సేవాదళ్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.శ్రీను తెలియ జేశారు. ముఖ్యంగా సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రభుత్వ పాఠశాల విజయ భేరి బెస్ట్ ఎన్రోల్మెంట్ అవార్డులు, ఉచిత స్టడీ మెటీరియల్, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, రక్తదాన శిబిరాలు, ప్రకృతి విపత్తులలో వరదలలో సహాయ కార్యక్రమాలు వంటి సేవలను దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఉపాధ్యాయ వర్గాలు అభిమానిస్తున్నారని డి.శ్రీను అన్నారు.ఇటీవల మొన్న ఆది వారము ఒరిస్సా రాష్ట్ర ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు రాయగడ జిల్లాను సందర్శించి ఉపాధ్యాయ సేవాదళ్ విభాగాన్ని శిక్షక్ సేవాదళ్ ఒడిశా పేరుతో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామని ఇది ఉపాధ్యాయ సేవాదళ్ ఏ.పి విధి విధానాల కు అనుబంధంగా ఒడిస్సా లో పని చేస్తుందని తెలియజేశారు. ఉపాధ్యాయుల యొక్క సంక్షేమానికి అనేక సంఘాలు ఉన్నాయని కానీ పెద్దలు ఆంధ్ర ప్రదేశ్ విద్యా శాఖ లో ఉన్నతాధికారి దేవానంద రెడ్డి స్ఫూర్తితో తాము విజయవాడ లో 13 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వంద లాది కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. త్వరలో తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్గడ్, తమిళనాడు, రాష్ట్రాల లో పర్యటన చేసి జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్ ఏర్పాటు చేస్తున్నట్లు డి.శ్రీను తెలియజేశారు. ఒరిస్సా రాష్ట్రం రాయగడ జిల్లా లో ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశం లో వందలాది ఒరిస్సా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పి. సీతా మహా లక్ష్మి ఉపాధ్యాయ సేవాదళ్ ఒరిస్సా రాష్ట్ర కన్వీనర్ గా ఎంపిక అయినట్లు డీ.శ్రీను తెలియచేశారు.

## సుపరి పాలన తొలి అడుగు.. గుమ్మడిదుర్రు గ్రామంలో 100% పూర్తి



పెనుగంచిప్రోలు,ఆగష్టు 12 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలం లోని గుమ్మడిదుర్రు గ్రామంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య పర్యవేక్షణలో క్లస్టర్ ఇంచార్జి చుంచు రమేష్ మరియు యూనిట్ ఇంచార్జి ఉప్పర వెంకట్,పొలంపల్లి మున్నేరు డ్యామ్ ఛైర్మెన్ పొన్నం బాలాజీ, ఐటీడీపి మండల కోర్డినేటర్ ఆల్లూరి శ్రీనివాసరావు, బూత్ కోర్డినేటర్ పొందూరు శ్రీనివాసరావు, నక్క రత్నం, ముచ్చు రాంబాబు కలిసి ప్రతి ఇంటికి ఇంటికి తిరిగి ఈ కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతంగా పూర్తి చేయడం జరిగినది.

## దివ్యాంగులైన విద్యార్థులకు జాతీయ ఉపకారవేతనాలు

జి.కొండూరు,ఆగష్టు 12 (వార్తాప్రభ) : దివ్యాంగులైన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్పుల (ఉపకార వేతనముల) మంజూరు కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎన్టీఆర్ జిల్లా సహాయ సంచాలకులు వి.కామరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు.2025-26 సంవత్సరములో కేంద్ర ప్రభుత్వము ద్వారా 9 మరియు 10వ తరగతి (ప్రీమెట్రిక్), ఇంటర్, డిగ్రీ లేదా డిప్లొమా లెవెల్ వరకు (పోస్ట్ మెట్రిక్), 240 ప్రకటిత ఉత్తమమైన సంస్థలలో గ్రాడ్యుయేట్/పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా డిప్లొమా (టాప్ క్లాసు ఎడ్యుకేషన్) మరియు ఆపై ఉన్నత విద్యలు చదువుచున్న దివ్యాంగులైన విద్యార్థులు కు ఉపకార వేతనముల మంజూరు కొరకు ఆన్ లైన్ లో https://scholarships.gov.in/ నందు ప్రీమెట్రిక్ (ఫ్రెష్/రెన్యూవల్) వారు ఈ నెలాఖరులోగా అనగా 31 ఆగస్టు 2025 లోపు, అలాగే పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్/ రెన్యూవల్) మరియు టాప్ క్లాసు ఎడ్యుకేషన్ వారు తేది: 31-10-2025 లోపు దరఖాస్తు చేసుకొనవచ్చు అని ప్రకటన లో తెలియజేశారు.జిల్లాలో 9వ తరగతి ఆపై ఉన్నత విద్యలు చదువుచున్న దివ్యాంగులైన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ స్కాలర్షిప్ గురించి https://depwd.gov.in/scholarships నందు సందర్శించి ఇతర వివరాలు తెలుసుకొని అర్హత గల దివ్యాంగులైన విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగించుకొనవలసినదిగా కోరారు.

## సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించిన పసుపులేటి మేఘన



మైలవరం,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణానికి చెందిన పసుపులేటి మేఘన అత్యంత ప్రతిభ కనబరిచి సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (సి టి యూ)లో సీటు సాధించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) దేశవ్యాప్తంగా నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ కామన్ టెస్ట్( సి యు ఈ టి) కు హాజరై ఆన్లైన్ ద్వారా జరిగిన పరీక్షలలో మేఘన అత్యధిక మార్కులు సాధించింది.విద్యార్థిని ప్రతిభ ఆధారంగా సైన్స్ గ్రూపులో బీఎస్సీ బోటనీ స్పెషలైజేషన్ సీటు దక్కింది. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ మెరిట్ లిస్టు ద్వారా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( సి టి యూ) లో తమ కుమార్తె సీటు సాధించడం సంతోషంగా ఉందని విద్యార్థిని మేఘన తల్లిదండ్రులు పసుపులేటి చైతన్య,రేణుక దేవి దంపతులు అన్నారు.విద్యార్థిని మేఘన ను పలువురు పట్టణ వాసులు అభినందించారు.

## నులిపురుగులను నిర్మూలిద్దాం





కృత్తివెన్ను,ఆగష్టు 12 (వార్తాప్రభ) : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని డాక్టర్ సంతోష్ కుమార్ షేక్ హీనా అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు 150 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదరావు అలాగే కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో మల మూత్ర విసర్జన చేయరాదని బయట తిరిగినప్పుడు పాదరక్షలు ధరించాలని గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచు కోవాలని,తిన్న తర్వాత అలాగే ముందు చేతులు పరిశుభ్రంగా సబ్బుతో కడుగు కోవాలని ,ఎప్పుడూ పరిశుభ్రమైన నీటినే త్రాగాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ టి ప్రభావతి, హెచ్ వి పద్మ,వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు యేసు పాదం, రాజ్య లక్ష్మి, యేసుబాబు, మురళీ కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మస్వరూపం

- శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదానం చేసిన చెన్నుపాటి కుటుంబ సభ్యులు



హనుమాన్ జంక్షన్, ఆగష్టు 12 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో వేంచేసి ఉన్న ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ అన్న ప్రసాద వితారణకు దాత చెన్నుపాటి వినోద్ కుమార్ శ్వేతా దంపతులు, చి"దన్విత అక్షిత, హనుమాన్ జంక్షన్ కు చెందిన వీరు అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. వారి కుటుంబ సభ్యులు చెన్నుపాటి రమాదేవి చేత దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేయించారు. మంగళవారం కావటంతో తెల్లవారుజాము నుండే భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయం లో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ పి. తారకేశ్వరరావు మరియు ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం వారు పాల్గొన్నారు .

## విద్యార్థుల ఆరోగ్యం కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ



పెనుగంచిప్రోలు, ఆగష్టు 12 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఏ ఎన్ ఎమ్ కరుణ పంపిణీ చేశారు.పిల్లల ఆరోగ్యం కోసం ప్రతి ఒక్క విద్యార్థి టాబ్లెట్స్ వేసుకోవాలని హెచ్ ఎమ్ శెట్టిపోగు రాము తెలియజేసారు. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం కోసం చేస్తున్న ఇటువంటి కార్యక్రమం విజయవంతం కావాలని కోరారు. ఈ.కార్యక్రమం లో ఆశ వర్కర్స్ ఉపాధ్యాయిని అంకమ్మ, మధ్యాహ్న భోజనం సిబ్బంది కొమ్ముకూరి మరియమ్మ, కుమారి, ఆయా శాంతమ్మ ఎస్ ఎమ్ సి సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు అండగా రాజ్ ఠాకూర్!!

- కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తాం
- అన్నం పెట్టే రైతన్న ఆనందంగా ఉండాలి
- రామగుండం ప్రజానీకం ఎమ్మెల్యే కుటుంబం అని మరవద్దు
- కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత మనాలి





పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 12 (వార్తాప్రభ ప్రతినిధి)అన్ని వర్గాలకు రాజ్ ఠాకూర్ అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత మనాలి ఠాకూర్ రైతులు రైతు కూలీలతో అన్నారు. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి మండలం రామారావుపల్లి, జయ్యారం గ్రామాలలో రైతులను కలిసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోదర స్వభావంతో సోదరీమణిగా మనాలి రైతులకు రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. వారితో సరదాగా మాట్లాడారు. కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తాం అని హామీ ఇచ్చారు.అన్నం పెట్టే రైతన్న ఆనందంగా ఉండాలి అన్నదే కాంగ్రెస్ ధ్యేయమని తెలిపారు.రామగుండం ప్రజానీకం ఎమ్మెల్యే కుటుంబం అని మరవద్దు అని స్పష్టం చేశారు.

## అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘం లో సభ్యురాలు గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .**




భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) కలెక్టరేట్,మహిళల ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధనలో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమం క్రింద అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, దివ్యాంగులు మరియు కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాలలో లేని అర్హులైన గ్రామీణ మహిళలను గుర్తించి, వారిని సెర్ప్ ఆధ్వర్యంలో ఋణ సౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు, చిన్నతరహా వ్యాపారాల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా, గ్రామీణ సమాజంలో వారి స్థానాన్ని మరింత బలపరచాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు.అందులో భాగంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధ మహిళలతో 10%-%15 మంది సభ్యుల వృద్ధ స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులతో 5%-%15 మంది సభ్యుల ప్రత్యేక సంఘాలు, అలాగే 15%-%18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలతో 10%-%15 మంది సభ్యుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సంఘాల ద్వారా వారికి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాయం, శిక్షణ వంటి సదుపాయాలను అందించి, వారిని సమాజంలో మరింత చురుకుగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ స్థాయి సహాయక సిబ్బంది, సి సి లు, ఏం ఎస్ ఓబీ లు చురుకుగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హురాలికి ఈ పథకం గురించి అవగాహన కల్పించడంతో పాటు, సంఘాలలో చేరడానికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.ఈ సదస్సులో డి ఆర్ డి ఓ విద్యా చందన గ, అధనపు డి ఆర్ డి ఓ నీలేష్ , మహిళా శిశు సంక్షేమ అధికారి శ్ స్వర్ణలత లెనినా , అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా హార్ ఘర్ తిరంగా యాత్ర

***ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి***



కుత్బుల్లాపూర్ ఆగస్టు 12, (వార్తాప్రభ) : గాజుల రామారం 125 డివిజన్ లో హార్ ఘర్ తిరంగా యాత్ర సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జండాలను కాలనీ వాసులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, లీగల్ సెల్ శివానంద్, అధ్యక్షులు సాయినాథ్, బీజేవైఎం కో కన్వీనర్ శ్యామ్, బీజేవైఎం అధ్యక్షులు పులిరాజు, ఓబీసీ అధ్యక్షులు లక్ష్మణ్, మహిళ మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్, మురళి, నరేష్ గౌడ్, వీరచారీ, శ్రీనివాస్, సుమన్, మోహన్, రాములు, బీజేపీ కార్యకర్తలు గాజులరామారం పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతి వేడుకలు

**గ్రంథ పాలకులకు ఘన సన్మానం**





భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయం లో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో వర్గీకరణ సిద్ధాంతమును ప్రవేశపెట్టి పుస్తకాల వర్గీకరణ సులువు తరం చేశారని కొనియాడారు. ఆయన సేవ మరువలేనిదని విద్యార్థిని విద్యార్థులు పాఠకులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రంధా పాలకులు గ్రంథాలయాలకి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవల వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు. అనంతరం గ్రంథాలయంలో పనిచేసిన గ్రంథ పాలకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్ , గ్రంధపాలకురాలు జి. మణి మృదుల విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు

# రాజన్న పాలనలో రైసింగ్ రామగుండం!!

- ప్రజా అవసరాలు తీర్చడమే ప్రథమ విధి
- అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా ప్రజాపాలన
- ఇందిరమ్మ పాలనలో ఆనందంలో ప్రజానీకం
- రామగుండం అభివృద్ధి ఫలాలు రెండేళ్లలో దర్శనం
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 12 (వార్తాప్రభ ప్రతినిధి) రాజన్న పాలనలో రైసింగ్ రామగుండం దర్శనమిస్తున్నదని పలువురు వాపోతున్నారు. ఇందుకు ఉదాహరణగా తాజాగా మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని సప్తగిరి కాలనీలో పది లక్షల రూపాయలు, ఖాజీపల్లి గ్రామంలో 12 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో టియుఎఫ్ఐడిసి (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిధులను వినియోగించి సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...... ప్రజా అవసరాలు తీర్చడమే ప్రథమ విధిగా అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా ప్రజాపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ పాలనలో ప్రజానీకం ఆనందంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. రామగుండం అభివృద్ధి ఫలాలు రెండేళ్లలో దర్శనం ఇవ్వనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు జె అరుణ శ్రీ, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మత్తుతో యువత చిత్తు!!

- చెడు వ్యసనాలు భవిష్యత్తు అవరోధకాలు
- డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదాం
- రామగుండం స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.సంధ్య





పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 12 (వార్తాప్రభ ప్రతినిధి) మత్తుతో యువత చిత్తు అవుతారని రామగుండం స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.సంధ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు వదులు వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో రాఖీ బంధన్ కార్యక్రమానికి ఎస్ఐ సంధ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. అనంతరం ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత మాట్లాడుతూ......మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మహిళల హక్కులు, అంగన్వాడి సేవలు, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్లు, ఉన్నత విద్య, లింగ వివక్షత, ఫోక్సో చట్టం, బాలసదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.మోహన్, లెక్చరర్లు, పోలీస్ సిబ్బంది, డి అడిక్షన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది : ఏనుగు సుదర్శన్ రెడ్డి.

**రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోకపోతే విద్యార్థుల బాగోగులు ఎవరు చూసుకోవాలి ?**

**స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే దీనిపై వెంటనే స్పందించాలంటున్నా మేడ్చల్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి**





జవహర్ నగర్, ఆగస్టు 12:(వార్తా ప్రభ)మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్, బాలాజీ నగర్ ఫైరింగ్ రేంజ్ దగ్గర లో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల గేటు ముందు డ్రైనేజ్ నీరు నిలవడంతో పాఠశాల లోపలికి వెళ్లాలన్నా బయటికి రావాలన్నా విద్యార్థులకు సమస్యగా మారింది. ప్రభుత్వ అధికారులు ఏ ఒక్కరు పట్టించుకోకపోవడంతో సోషల్ మీడియా ద్వారా సమస్యను తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి పాఠశాలకు చేరుకొని అక్కడ పరిశీలించగా దోమలతో పెద్ద మురికి నీటి మడుగు గా మారింది. పాఠశాలలోకి పారుతున్న మూర్కినీటిని చూసిన సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి అక్కడ స్థానిక బిజెపి నాయకులతో తనవంతుగా శ్రమదానం చేశారు. తానే స్వయంగా డ్రైనేజ్ మురుగు నీటిలో దిగి సమస్య కొంతైనా తగ్గించాలనే ఉద్దేశంతో మురికి నీటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వెంటనే జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేసి శాశ్వత పరిష్కారం చేయాలని తెలియజేశారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఇక్కడి అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం బాధాకరం. ఈ మురుగు నీళ్ల వల్లా విద్యార్థులకు లేనిపోని రోగాలు వస్తాయని తెలిసి కూడా స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విద్యార్థులకు ఓటు బ్యాంకు ఎలాగో ఉండదు కదా అని సమస్యను పట్టించుకోవడంలేదు అని అన్నారు.కానీ తాను మాత్రం జవహర్ నగర్ నా గుండెకాయ అని చెప్పుకొని తిరుగుతాడు. ఎలక్షన్లు వచ్చినప్పుడు డబ్బులు పడేస్తే ఓట్లు వస్తాయని ఉద్దేశంతో ఎటువంటి సమస్యను పట్టించుకోకపోవడం ప్రజలపై ఇంత నిర్లక్ష్యం ఎందుకు అని ప్రశ్నించారు? ఇప్పటికైనా ప్రజల సమస్యలు తీర్చాలంటూ లేదంటే ప్రజలు తిరగబడే రోజులుఎంతో దగ్గర్లోనే ఉన్నాయి అన్నారు. ఈ సమస్యపై స్థానిక బిజెపి నాయకులు రంగుల శంకర్ నేత, కుర్ర పుణ్యరాజు, మరాటి బాబు,వేపుల సన్నీ,ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, కోమాకుల రాజు, లక్ష్మీరెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## ప్రతి మంగళవారం ప్రజలకు అందుబాటులో ఉంటా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్,శానిటేషన్ పై మున్సిపల్ సిబ్బంది స్పెషల్ ఫోకస్ పెట్టాలని మున్సిపల్ కమిషనర్ సుజాత అన్నారు మంగళవారం



సుజాతనగర్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డుకు పారిశుధ్య, నీటి, వీధి దీపాల సమస్యలను పరిష్కరించాల సూచించారు.వార్డ్ ఆఫీసర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మురుగునీటి నిల్వలు లేకుండా పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మంగళవారం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు

## తీవ్ర పోటీ నడుమ ఎన్.సి.సి. ప్రవేశ ప్రక్రియ!!

**పారదర్శకంగా ఎంపిక చేసిన బెటాలియన్ సుబేదార్**





పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 12 (వార్తాప్రభ ప్రతినిధి)గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ సి సి (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) ప్రవేశ ప్రక్రియ ముగిసింది. 30 సీట్లకు గాను 65 మంది విద్యార్థులు పోటీ పడగా 20 మంది బాలురు 11 మంది బాలికలు ఎంపిక అయినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా ప్రకటనలో వివరాలను వెల్లడించారు. తీవ్ర పోటీ నడుమ ఎన్.సి.సి. ప్రవేశ ప్రక్రియ కొనసాగినట్లు పేర్కొన్నారు. అత్యంత పారదర్శకంగా ఎంపిక చేసిన కరీంనగర్ 9వ బెటాలియన్ సుబేదార్ రమేష్ తాప, ఇన్స్ట్రక్టర్ అజ్మద్ ఆలీలకు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, ఎన్.సి.సి. లెఫ్టినెంట్ ఆఫీసర్ తిరుపతి, లెక్చరర్ సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాలక్ష్మి మహాత్యం!!

*కనక వర్షం కురిపించిన రాఖీ పండగ*

*గోదావరిఖని డిపోకు రికార్డు స్థాయి ఆదాయం*

*తెలంగాణలో నెంబర్1గా నిలిచిన వన్ డే కలెక్షన్*



పెద్దపల్లి/ గోదావరి ఖని: ఆగస్టు 12 (వార్తాప్రభ ప్రతినిధి) మహాలక్ష్మి మహత్యం గోదావరిఖని పేరును మరోసారి తెలంగాణ చరిత్రలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టింది. రాఖీ పండగ రోజున కనక వర్షం కురిపించినది. ఎప్పుడు ఎలా ఏమిటి తెలుసుకోవాలంటే కథనం చదవండి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని ఆర్టీసీ డిపో ఆదాయ మార్గం అని పేరు ఉన్నది. దానికి తగ్గట్టుగానే రాఖీ పౌర్ణమి నాడు మహాలక్ష్మి పథకానికి మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఆధార్ కార్డు చూపించి మరి వినియోగించుకున్నారు. ఆ ఒక్క రోజే 63 లక్షల 25 వేల రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల కంటే ఎక్కువ ఆదాయం సేకరించినట్లు వివరాలను ప్రకటనలో వెల్లడించారు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం. ఈ సందర్భంగా మంగళవారం డిపో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు, సూపర్వైజర్లు, సిబ్బంది అందరికీ స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఇది రెట్టింపు ఉత్సాహంతో డిపో ఆదాయ పెంపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ వలీ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## వైసీపీలో ప్రయోగాలు.. విషయం ఇదీ.. !

ప్రతిపక్షం వైసీపీలో ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. నియోజకవర్గాల్లో మార్పుల నుంచి జిల్లాల ఇంచార్జిల వరకు ఈ మార్పులు కొనసాగుతున్నాయి. ఏడాది కిందట ఎన్నికల అనంతరం మార్పులు చేసిన పార్టీ అధినేత జగన్.. ఇప్పుడు మరోసారి మార్పుల దిశగా అడుగులు వేస్తున్నారు. దీనికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. వీటి కారణంగానే మరోసారి పార్టీలో మార్పులు జరుగుతున్నాయని అంటున్నారు. గత 10 మాసాల కిందట జరిగిన మార్పుల్లోనూ ఇప్పుడు కొన్ని తీసివేతలు ఉంటాయని చెబుతున్నారు. 1) నియోజకవర్గాల్లో నేతలపై పట్టు లేకపోవడం: ప్రస్తుతం నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లుగా ఉన్న నాయకులకు పట్టు లేదన్న టాక్ వినిపిస్తోంది. ఉదాహరణకు విజయవాడ పశ్చిమలో గత ఎన్నికల సమయంలో ఆసిఫ్‌కు అవకాశం ఇచ్చారు. కానీ, ఆయన పుంజుకోలేక పోతున్నారు. బలం ఎక్కడా కనిపించడం లేదు. ఇక, ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోనూ.. పరిస్థితి ఇలానే ఉంది. నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి ఇక్కడ పుంజుకోలేక పోతున్నారు. ఇలా.. ఉన్న నియోజకవర్గాల్లో మార్పులు చేయనున్నారు. 2) పాతవారికే ఛాన్స్: ప్రస్తుతం నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఇంచార్జ్‌లు లేరు. గత ఎన్నికల్లో చేసిన మా ర్పుల కారణంగా.. నియోజకవర్గాలపై ప్రభావం పడింది. నేతలను ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మార్పు చేసిన ఫలితంగా.. రెండు చోట్లా పార్టీ పట్టు పోగొట్టుకుంది. ఈ క్రమంలో ఇప్పుడు పాతవారికే తిరిగి వారి వారి నియోజకవర్గాలను అప్పగించనున్నారు. తద్వారా తిరిగి బలమైన నియోజ కవర్గాలు సాధించేలా ప్లాన్ చేస్తున్నారు. సుమారు 50 నియోజకవర్గాల్లో పాతవారికే ఛాన్స్ చిక్కనుంది. ఇదే సమయంలో అభ్యర్థులు లేని నియోజకవర్గాల్లో కొత్త వారికి ఛాన్స్ ఇవ్వనున్నారు. 3) జిల్లాల ఇంచార్జ్‌లు: ప్రస్తుతం జిల్లాలకు ఉన్న ఇంచార్జ్‌ల పనితీరుపై విమర్శలు వస్తున్నాయి. కొందరు బాగానే పనిచేస్తున్నా.. మరికొందరు వెనుకబడుతున్నారు. వీరిపై ఇప్పటికే రిపోర్టులు తెప్పించుకున్న పార్టీ అధినేత మార్పులు, చేర్పుల దిశగా అడుగులు వేయాలని నిర్ణయించారు. తద్వారా యాక్టివ్‌గా ఉండే వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలానే.. జిల్లాల నేతలపై కూడా ప్రత్యేకంగా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయనున్నారు. తద్వారా జిల్లాల్లో జరుగుతున్న రాజకీయాలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేయడంతోపాటు వాటిని కంట్రోల్ కూడా చేయనున్నారు.

## పేకాట శిబిరం పై దాడి 8 మంది అరెస్ట్.

**అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటాం.ఎస్ఐ శ్రీనివాస్.**




**కైకలూరు ఆగస్టు 12 (వార్తా ప్రభ)** ఈ రోజు అనగా 12.08.2025 మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో, కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ సూచనల మేరకు, టౌన్ ఎస్ఐ ఆర్. శ్రీనివాస్ సిబ్బందితో కలిసి వింజరంలాకుల సాలిపేట ప్రాంతంలో ఆకస్మిక దాడి నిర్వహించారు.దాడి సమయంలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుండి ?10,300 నగదు,52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రజల ఆర్థిక అవసరాలకు విఘాతం కలిగించే పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్నవారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము.ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలు గమనించిన పక్షంలో, దయచేసి డయల్ 112 లేదా కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వండి. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి" అని తెలిపారు.

## అమ్మ నోట-నీతి ఊట



కన్నవారి ప్రేమలోన
సామజిక సేవలోన
అగ్ర స్థానముండాలి
స్నేహమనే కోటలోన
మల్లెలాంటి మనసుతోన
పల్లెలాంటి సొగసుతోన
భువిలో ఉపకరించాలి
వల్లి వంటి గుణంతోన
ఈ విశాల జగతిలోన
అంతులేని ప్రగతిలోన
ముమ్ముందుకు సాగాలోయ్!
మేలు చేయు దారిలోన
నివసించే ఊరిలోన
శ్రేష్టమైన చెలిమిలోన
మంచి పేరు గడించాలి
చేస్తున్న వృత్తిలోన

**గద్వాల సోమన్న,**
9966414580

# రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దారపనేని






**కనిగిరి ఆగస్టు 12 వార్తా ప్రభ ప్రతినిధి** రాజధాని అమరావతి లోని మందడం గ్రామంలో మంగళవారం నూతనంగా నర్రా నారాయణ స్థాపించిన %చీచీ=% రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్రా నారాయణ దారపనేనికి దుశ్యాలవతో సన్మానించి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ చిన్ననాటి, చిరకాల మిత్రులైన నర్రా నారాయణ కనిగిరి ప్రాంతానికి సుపరిచితుడని, నారాయణ వ్యాపార సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, నారాయణ ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసరావు, వంగా నాగిరెడ్డి, నూతంగి లక్ష్మీనారాయణ, బాల కాయల గోపాలరావు, కనిగిరి, ఉదయగిరి ప్రాంత వాసులు, పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, సన్నిహిత మిత్రులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నర్రా నారాయణకు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళలకు ఉచిత బస్సు పథకంను ఈ నెల 15 వ, తేదీన ఎన్.టి.ఆర్.జిల్లా పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , ఇతర శాఖల అధికారులతో కలిసి కృష్ణ లంక పోలీసు స్టేషన్ పరిదిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలను అందించారు.అనంతరం భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు మరియు ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... ఈనెల 15వ తేదీన పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా మహిళలకు ఉచిత బస్సు పథకంను ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమంలో మంత్రులు,వి.ఐ.పి.లు ఇతర అధికారులు పాల్గొంటారు. పి.ఎన్.బి .ఎస్.పరిసర ప్రాంతాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్ , సౌత్ ఎ.సి.పి. పవన్ కుమార్ , ఇతర ఏ.సి.పి.లు, ఆర్.టి.సి.అధికారులు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ముఖ్య అధికారులతో సమీక్షలో పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు.





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 15 న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోతున్న స్వాతంత్ర వేడుకల భద్రత ఏర్పాట్లపై మంగళవారం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ జి.లక్ష్మిశ లి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు , జిల్లా అధికారులతో ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం లో ఆయా శాఖల అధికారులు చేయు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ... స్వాతంత్ర వేడుకలలో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి , మినిస్టర్లు , వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు ప్రజలు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు విచ్చేస్తారు. ఈ నేపథ్యంలో స్టేడియం పరిసర ప్రాంతాలలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్ల గురించి, వేడుకల్లో కంటిజెన్సీ బృందాలు కవాతు ఏర్పాట్ల గురించి, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి కూలకుషంగా చర్చించడం జరిగింది.స్టేడియం నందు మరియు పరిసర ప్రాంతాలలో భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేశారు. ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం మరియు పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లపై మరియు ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి విచ్చేయు ప్రముఖులకు మరియు ప్రజలకు లా %ం% ఆర్డర్ మరియు ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మి శ, డి.ఐ.జి. ఐ.ఎస్.డబ్ల్యూ కె.ఆరిఫ్ హాఫీజ్ , డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత , ఎస్.వి.డి ప్రసాద్ , ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు మరియు జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు చేయాలి

**ఆర్టీసీ డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 12(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో గేటు వద్ద సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి వై బసవలింగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే పి ఆర్ సి కమిషన్ ను ఏర్పాటు చేయాలని,ఐ.ఆర్ ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే జీవోను రద్దు పరచాలని,పెండింగ్లో ఉన్న నాలుగు డీ ఏ లను వెంటనే విడుదల చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం లేదా ఆర్టీసీ సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని తెలిపారు.రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఆర్టీసీలో వివిధ కేటగిరిలో ఉన్న సుమారు ఎనిమిది వేల ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. విశాఖ స్టీల్ డిపో తరలించుట ఆపాలని మరియు మిగిలి ఉన్న అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో డిపో కార్యదర్శి పి శ్రీనివాసరావు డిపో అధ్యక్షులు బీవీ ఆంజనేయులు వర్కింగ్ ప్రెసిడెంట్ జే.ఆంజనేయులు గ్యారేజ్ కార్యదర్శి వీ.కోటేశ్వరరావు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## తూర్పుపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**చేజర్ల ఆగస్టు 12 (వార్తాప్రభ)** మండలంలోని తూర్పుపల్లి మాముదురు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది.పంట వేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి సుజాత తెలిపారు.అదేవిధంగా వరి పంటలో వచ్చు తెగుళ్ల పురుగులు యాజమాన్యం పద్ధతులు గురించి రైతులుకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విఏఏ లు శ్రీనివాసులు విజయ మరియు రైతులు పాల్గొన్నారు.

## విలేకరి వసంత్ ను పరామర్శించిన ప్రత్తిపాటి శ్రీధర్




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రభ విలేకరి వసంత్ ను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరామర్శించారు. ఇటీవల వ్యాయామశాలలో వర్కౌట్స్ చేస్తుండగా వసంత్ మోకాలికి గాయమవడంతో ఎం జే నాయుడు ఆసుపత్రి లో శస్త్ర చికిత్స చేశారు. ఆయనను మంగళవారం పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వసంత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## చెనికల వారి నాగర్పమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఆగస్టు 12 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో వెలసి ఉన్న నాగర్పమ్మ దేవస్థానంలో చెనికల వెంకటయ్య శ్రీమతి పెదవెంగమ్మ దంపతులు , కుమారులు చలపతి దంపతులు, కిరణ్ దంపతులు, రవి దంపతులు, శ్రీనివాసులు నాగర్పమ్మ కొలుపులను ఘనంగా నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పుకోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చినమాల కొండయ్య, మాధవ, మానం మల్లికార్జునరావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, రాములు, లక్ష్మణ్, చెనికల రమణాచార్యులు, దారపనేని నరసింహనాయుడు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు. కొలువులకు విచ్చేసిన బంధుమిత్రులకు, భక్తులకు చెనికల వెంకటయ్య కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నులిపురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**-ఎస్ మస్తాన్ వలి**

**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 12(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మస్తాన్ వలి తెలిపారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఆవరణలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు మంగళవారం ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా తిన్న తర్వాత,మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. శుభ్రమైన నీటిని తాగుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ కళాశాలలోని 140 మంది విద్యార్థిని ,విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశామన్నారు .ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతోపాటు, పరిసరాల శుభ్రత పాటించి ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి నాగుల్ మీరా,హెచ్ వి సూపర్ వైజర్ విజయ కుమారి, ఏ.ఎన్.ఎం దీనమ్మ, ఆశా వర్కర్ ఎం .సులోచన, వాలంటీర్లు సన్నీ,సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం.

ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మచిలీపట్నం ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగుల దినోత్సవం ను నిర్వహించారు. పాఠశాల విద్యార్థి విద్యార్థులకు మందు బిల్లలు పంపిణీ చేశారు. చిన్నపిల్లలకు సిరప్ లు వేశారు. ప్రతి సంవత్సరం కృష్ణాజిల్లా (ఆగస్టు 12–2025 తర్వాత ఆగస్టు 20, 2025న మాప్ అప్) లో మార్చి ఆగస్టులలో (సంవత్సరానికి రెండుసార్లు) నిర్వహిస్తారు.

**కార్యక్రమ లక్ష్యం:** పిన్ వార్మ్, రౌండ్ వార్మ్, టేప్ వార్మ్ వంటి పేగు పరాన్నజీవులను నిర్మూలించడానికి. 1–19 సం ల పిల్లలో రక్తహీనత , పోషకాహార లోపం నివారించడానికి, కౌమార బాలికలలో తెల్లటి ఉత్సర్గ వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి. పాఠశాలలో డ్రాపౌట్‌లను తగ్గించడానికి ఉపయోగపడుతుంది నులిపురుగుల నిర్మూలన ప్రయోజనాలను అధికారులు వెల్లడించారు. దీని గురించి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుందనీ. పోషకాహార తీసుకోవడం మెరుగుపడుతుందన్నారు. రక్తహీనతను నియంత్రిస్తుంది .సమాజంలో నులిపురుగుల సంక్రమణను తగ్గించడంలో సహాయపడుతుంది. పాఠశాలలు అంగన్‌వాడీలలో హాజరును మెరుగుపరుస్తుంది . శారీరక, మానసిక ఎదుగుదల అవరోదాలను తొలగించడంలో సహాయపడుతుంది అని జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు వివరించారు.



**ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ:**

అంగన్‌వాడీ, అన్ని యాజమాన్యాల పాఠశాలలు, జూనియర్ సాంకేతిక కళాశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరకీ, పాఠశాలకు వెళ్లని పిల్లలతో సహ ప్రయాణంలో ఉన్న పిల్లలలో నులిపురుగులను నిర్మూలించడానికి ప్రజా రవాణా ప్రదేశాలలో ప్రత్యేక బూత్‌లను నిర్వహిస్తారు అని పాఠశాలలు, హాస్టళ్లలోని వంటవారికి కూడా ఈ రౌండ్‌లో నులిపురుగులను నిర్మూలించడానికి మాత్రలు పంపిణీ చేస్తారు. ఆగష్టు 12 2025న మచిలీపట్నం చిలకలపూడి పాండురంగ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన 2వ రౌండ్ %బీఐణ% కార్యక్రమం కలెక్టర్ గీతాంజలి శర్మ చే ప్రారంభించారు. ప్రారంభించి నా రోజే 99% పాఠశాలలను కవరేజ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ఠ , జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ప్రేమ్ చందు , కార్యక్రమ రాష్ట్ర ప్రత్యేక పర్యవేక్షకులు డా. మాలిని పాల్గొన్నారు.

## ప్రతినెలా అన్నసమారాధన చేస్తున్న కళ్ళే నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

**ఆహా.. రుచుల వంటకాలతో.... పేదలకు అన్నసమారాధన..**

**45నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..**



విజయవాడ పశ్చిమ ఆగష్టు12.,(వార్తా ప్రభ ప్రతినిధి)మాంసా రుచులతో ఆహా అనిపించే వంటకాలలతో ప్రతి నెల పేదలకుఅన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్న స్వర్గీయ కళ్ళే లలితకుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని పలువురు ప్రార్ధనలు చేస్తున్నారు. స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమై 45నెలలు గడుస్తున్నా... ప్రతి నెల కళ్ళే జ్ఞాపకార్ధం పేదలకు మంచి రుచుల వంటకాలతో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు నిర్వహిస్తున్నారు.అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్ధం, కళ్ళే లలిత వీధిలో మంగళవారం పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 45నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్ధిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు అన్నసమారాధన చేయాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నానో ఎరువులతో తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు

***'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో రైతులకు నానో ఎరువుల ప్రయోజనాలపై అవగాహన డ్రోన్ సహాయంతో నానో ఎరువుల పిచికారి విధానాన్ని పరిశీలించిన ఎన్‌టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి విజయకుమారి***





విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని సాధించేందుకు రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అసవరం ఎంతైనా ఉందని ఎన్‌టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి (డీఏఓ) డీఎంఎఫ్ విజయకుమారి తెలిపారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు అనుకరించాలని సూచించారు. విజయవాడ రూరల్ మండలం 1 రైతు సేవా కేంద్రంలో, జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం నున్నకు చెందిన ఆదర్శ రైతు కొల్లి కోటిరెడ్డి పంట పొలంలో ప్రయోగాత్మకంగా ఇఫ్కో నానో యూరియా, నానో డీఏపీని ఇఫ్కో కిసాన్ డ్రోన్ ద్వారా వరి పంటపై ప్రదర్శనాత్మకంగా పిచికారీ చేసి రైతులకు చూపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ విధానంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని రైతులకు వివరించారు. పెట్టుబడిని తగ్గించేందుకు ప్రభుత్వం నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు. రైతులు ఎకరానికి సుమారు మూడు నుంచి నాలుగు యూరియా కట్టలను వినియోగిస్తున్నారని, అయితే, ఏటా ఒక్కో యూరియా కట్టను తగ్గించుకుని, దాని స్థానంలో నానో యూరియాను పిచికారి చేయాలన్నారు. దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని నిర్ధారణ అయిందన్నారు. అంతేగాకుండా దిగుబడి కూడా పెరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం రైతులు పంటలను సాగు చేసుకుంటూనే, అదనపు ఆదాయం పొందేందుకు పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. సోలార్ ప్యానల్స్ కింద పలు రకాల పంటలను ఎలా సాగు చేసుకోవచ్చో వివరించారు. విజయవాడ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ బొడ్డపాటి వెంకటేశ్వరరావు, నానో యూరియా మరియు నానో యూరియా, డీఏఈప వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ నానో ఎరువుల స్ప్రేయింగ్ ద్వారా సమయం, ఖర్చు ఆదా అవడంతో పాటు పంటకు పూర్తిగా ఎరువుల లభ్యత ఉంటుందని, కూలి ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. అలాగే, పంట నమోదు ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామంలోని రైతులు అందరూ రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ వ్యవసాయ అధికారి కుర్రా రఘురాం, ఉద్యాన అధికారి పరమేశ్వర్ రెడ్డి, నున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పామర్తి శ్రీనివాసరావు, గంపా శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా

***ప్రతిఒక్కరి ఇంటిపై జెండా ఎగరాలి***






విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించిన బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , బీజేపీ నేతలు , ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు , అధ్యాపకులు ఈ వేడుకల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా సెక్రటరీ షేక్ బాజీ,పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు నిర్వహిస్తున్న తిరంగా యాత్ర ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం రామరాజ్యనగర్ , కబేళా ఉర్దూ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన యాత్ర ప్రధాన రహదారి గుండా సితార వరకు సాగింది.బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ , బీజేపీ మైనార్టీ మోర్చా సెక్రటరీ షేక్ భాష,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, బీజేపీ నేతలు త్రివర్ణ పతాకాలు చేతబూని భారతమాతాకు జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర సెక్రెటరీ షేక్ భాష మాట్లాడుతూ అజాది కా అమృత్ మహెూత్సవ్ లో భాగంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా హర్ ఘర్ తిరంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయవచ్చన్నారు. వలస పాలనలో స్వేచ్ఛ భారతం, త్రివర్ణ పతాక రెపరెపల కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల ధైర్యాన్ని, కృషిని గుర్తు చేశారు. దేశ జనాభాలో 20 శాతం గా ఉన్న ముస్లిం, మైనారిటీలు ప్రధాని మోడీ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని తెలిపారు.ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ మాట్లాడుతూ దేశానికి స్వా తంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అజాదీ కా అమృత్ మహెూత్సవ్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ నివాసాలపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని, స్వాతంత్ర స్ఫూర్తిని, జాతి సమైక్యతను చాటాలన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బీ వెంకన్న, స్టాఫ్ కృష్ణ కిషోర్, రఫీక్ ,బీజేపీ నేతలు వై విశ్వేశ్వరరావు , దేవిన హరిప్రసాద్, పచ్చిపులుసు శివప్రసాద్, రెడ్డిపల్లి రాజు, పైలా సురేష్, కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, దుర్బేసుల హుస్సేన్, దుర్బేసుల మీరావలి, నున్నా కృష్ణ,లింగాల అనిల్, పిట్టల గోవిందు, పెదపాటి చంద్రశేఖర్, జ్ఞాన బాలన్, తదితరులు పాల్గొన్నారు.

## కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం.



ముదినేపల్లి ఆగస్టు 12 (వార్తా ప్రభ) ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్థానిక కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సహకారంతో హర్ ఘర్ తిరంగా అభియాన్ (ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం) ప్రచార కార్యక్రమం ఈరోజు సాయంత్రం ముదినేపల్లిలో ముస్లిం సోదరుల మసీదు ప్రాంతంలో కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి అధ్యక్షతన ఇంటింటికి వెళ్ళి జాతీయ జెండాలు పంచి పెట్టడం జరిగింది.ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొల్లిపర నాగరాజు,బండారు పాండురంగారావు, వత్తుమిల్లి ప్రసాద్, కొల్లిపర సాయి ఫణీంద్ర, అడుసుమిల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## విలేకర్లు రాసిన వార్తలు మనం పాజిటివ్ గా తీసుకోవాలి

**● మన విధినిర్వహణలో వారి అనుభవ పూర్వకమైన సలహాలు సూచనలు ఉపయుక్తంగా ఉంటాయి ● సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ రాసిన "రమణీయం" ● సమాజానికి కరదీపిక**







విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ రాసిన రమణీయం గ్రంథం సమాజానికి కరదీపిక లాంటిదని విజయవాడ వెస్ట్ డివిజన్ ఏ సీ పి దుర్గారావు అన్నారు. అలాగే విలేకరులు రాసిన వార్తల్లో అంశాలను పాజిటివ్ గా తీసుకోవాలని వారిచ్చే అనుభ పూర్వకమైన సలహాలు సూచనలు మనకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆయన అన్నారు. యేమినేని వెంకట రమణ రచించిన "రమణీయం" గ్రంథం ఇటీవలే కే బి ఎన్ కళాశాల గ్రంథాలయం రీడింగ్ హాల్లో ఆవిష్కరించిన విషయం తెల్సిందే. కాగా తన గ్రంథాన్ని రచయిత యేమినేని వెస్ట్ డివిజన్ పరిధిలోని పోలీసు స్టేషన్లు సి ఐ లు ,సిబ్బందిని మర్యాద పూర్వకంగా కలిసి అందించారు. ఈ క్రమంలో తొలుత వెస్ట్ డివిజన్ ఏ సీ పీ దుర్గారావు అందించారు. అదే సమయంలో వెస్ట్ డివిజన్ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన ట్రైనీ ఎస్ ఐ లు సమక్షంలో ఏ సి పి దుర్గారావు రచయిత యేమినేని ని శాలువాతో సత్కరించి రచయిత ను అభినందించారు. ఈ సందర్భంగా ఏ సి పి ట్రైనీ ఎస్ ఐ లకు పై సూచనలు చేశారు. వన్ టౌన్ సి ఐ జి గురు ప్రకాష్, కొత్తపేట సి ఐ ఎస్ చిన కొండలరావు, భవానిపురం సి ఐ ఉమామహేశ్వరరావు, ఎస్ ఐ ,ఏ ఎస్ ఐ, పోలీసు సిబ్బందికి రచయిత యేమినేని తాను రాసిన రమణీయం గ్రంధాన్ని అందించారు.

## శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర గురు సార్వభౌముల వారి ఆరాధన మహెూత్సవములు



విజయవాడ పశ్చిమ ఆగస్టు 12(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ సద్గురు రాఘవేంద్ర స్వామి బృందావన్ సేవా సమితి ఆధ్వర్యంలో, స్థానిక బ్రాహ్మణ వీధిలో శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర గురు సార్వభౌముల వారి 354 వ ఆరాధన మహెూత్సవములు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ రాఘవేంద్ర స్వామి, బృందావన్ సేవా సమితి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి నందిపాటి శంకరరావు, కోశాధికారి కేదారిశెట్టి గుప్త, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నున్న కృష్ణ, విశ్వ హిందూ పరిషత్ విజయవాడ జిల్లా ఉపాధ్యక్షులు పొట్టి శ్రీహరి,జిల్లా సహ కార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం హై స్కూల్‌లో నులిపురుగుల నిర్మూలన మందుల పంపిణీ



రెడ్డిగూడెం ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం హై స్కూల్ ప్రాంగణంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రజా నాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొని పిల్లలకు స్వయంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ, "పిల్లలలో తరచుగా వచ్చే నులిపురుగులు వారి శారీరక ఎదుగుదలకే కాకుండా మానసిక ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తాయి. ఈ సమస్యను నివారించడానికి ప్రభుత్వం ప్రతి పాఠశాల విద్యార్థికి ఉచితంగా ఆల్బెండజోల్ మందులుఅందిస్తోంది అని ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తు ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపయోగపడతాయి" అన్నారు.కార్యక్రమంలో స్థానిక వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎండిఓ కార్యాలయ అధికారులు పాల్గొని పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా చేపట్టిన ఈ ప్రయత్నం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## నవజాత శిశువుకు మెరుగైన వైద్యం కోసం రూ 15 లక్షల ఎల్ ఓ సీ అందజేత..

***కూటమి నేతలతో కలిసి అందజేసిన ఏపీ ఆర్యవైశ్య మహాసభ మాజీ గౌరవాధ్యక్షులు, జనసేన నాయకులు పెనుగొండ సుబ్బారాయుడు , పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్***



విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ .ఓ. సీ ను మంగళవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఏపీ ఆర్యవైశ్య మహాసభ మాజీ గౌరవాధ్యక్షులు, జనసేన నాయకులు పెనుగొండ సుబ్బారాయుడు, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు.47 వ డివిజన్, కుండల మార్కెట్ కు చెందిన పోతిన భవాని (25) తక్కువ బరువుతో ఉన్న శిశువుకు జన్మనివ్వడంతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.శిశువుకు మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఎల్ ఓ సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 15 లక్షల 61 వేల ఎల్ ఓ సీ ను చిన్నారి తండ్రి కి అందజేశారు.త్వరితగతిన ఎల్.ఓ. సీ ను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య , జనసేన 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష,42వ డివిజన్ ప్రెసిడెంట్ ప్రత్తి నాగేశ్వరరావు, బీజేపీ నేత వేరుకొండ ఉమాకాంత్ , మంగళపురి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బూడిద ట్యాంకర్ ఢీకొని మహిళ దుర్మరణం

**మృతురాలు కొండపల్లి నివాసి**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 12 (వార్తా ప్రభ ప్రతినిధి): విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ సమీపంలోని వేడినీళ్ల కాలువ వంతెనపై మంగళవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందింది. పోలీసుల కథనం ప్రకారం కొండపల్లి ఏబీఎం పేటకు చెందిన పరగటి విజయమ్మ (45) కుమారుడు ప్రవీణ్ (21) కలిసి మంగళవారం మధ్యాహ్నం బైక్ పై గుంటుపల్లిలో బంధువులను పలుకరించేందుకు వెళ్లారు. తిరిగి సాయంత్రం కొండపల్లి వస్తుండగా ఇబ్రహీంపట్నం వేడినీళ్ల కాలువ వంతెనపై వెనుక నుంచి బూడిద ట్యాంకర్ ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో విజయమ్మ అక్కడికక్కడే దుర్మరణం చెందగా ప్రవీణ్ హెల్మెట్ ధరించి ఉండటంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మహిళ మృతికి కారణమై ఆగకుండా వెళ్లిపోయిన బూడిద ట్యాంకర్ ను ట్రాఫిక్ ఆర్ఎస్సై బి.లక్ష్మణరావు, సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. విజయమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఎస్సై జి.విజయలక్ష్మి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఒడిశా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్‌లో రూ.4600 కోట్ల వ్యయంతో సెమీకండక్టర్ తయారీ యూనిట్ల ఏర్పాటు.

**ఆమోదించిన క్యాబినెట్**

**ఇండియా సెమీ కండక్టర్ మిషన్: కాంపౌండ్ సెమీకండక్టర్, అధునాతన ప్యాకేజింగ్ రంగంలో వేగంగా వృద్ధి చెందుతున్న భారత్**

**న్యూ ఢిల్లీ (పి.ఐ.బి.), ఆగస్టు 12:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) కింద మరో నాలుగు సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.ఇప్పటికే వివిధ దశల్లో అమల్లో ఉన్న ఆరు ఆమోదిత సెమీ కండక్టర్ ప్రాజెక్టులతో భారత్‌లోని సెమీ కండక్టర్ వ్యవస్థ వేగం పుంజుకుంటోంది. ఈ రోజు ఆమోదం పొందిన నాలుగు ప్రతిపాదనలు ఎస్ఐసీసెమ్, కాంటినెంటల్ డివైజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సీడీఐఎల్), 3డీ గ్లాస్ సొల్యూషన్స్ ఐఎన్‌సీ, అడ్వాన్స్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ (ఏఎస్ఐపీ) టెక్నాలజీల నుంచి వచ్చాయి.ఆమోదం పొందిన ఈ నాలుగు ప్రతిపాదనలు సుమారుగా రూ.4,600 కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ తయారీ సౌకర్యాలను ఏర్పాటు చేసి 2034 మంది నిపుణులకు ఉద్యోగాలు కల్పిస్తాయని అంచనా వేస్తున్నారు. ఎలక్ట్రానిక్ తయారీ వ్యవస్థకు ప్రోత్సాహం పరోక్షంగా అనేక ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఈ రోజు మరో నాలుగు ప్రతిపాదనలను ఆమోదించడంతో ఐఎస్ఎం ద్వారా ఆమోదం పొందిన ప్రాజెక్టుల మొత్తం సంఖ్య పదికి, మొత్తం పెట్టుబడులు 6 రాష్ట్రాల్లో రూ.1.60 లక్షల కోట్లకు చేరుకున్నాయి. టెలికాం, ఆటోమోటివ్, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్ వినియోగ వస్తువులు, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా ఆమోదం పొందిన నాలుగు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఆత్మనిర్భర్ భారత్‌కు గణనీయంగా తోడ్పడతాయి.ఎస్ఐసీసెమ్, త్రీడీ గ్లాస్ లను ఒడిశాలో నెలకొల్పుతారు. సీడీఐఎల్ పంజాబ్‌లో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్ఐపీ ఏర్పాటవుతుంది.ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఉన్న ఇన్ఫో వ్యాలీలో సిలికాన్ కార్బయిడ్ (ఎస్ఐసీ) ఆధారిత కాంపౌడ్




సెమీ కండక్టర్ సమీకృత తయారీ కేంద్రాన్ని యూకేకి చెందిన క్లాస్-సిక్ వేఫర్ ఫ్యాబ్ లిమిటెడ్ సహకారంతో ఎస్ఐసీసెమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తోంది. ఇది దేశంలోనే మొదటి వాణిజ్య కాంపౌండ్ తయారీ వ్యవస్థ అవుతుంది. సిలికాన్ కార్బయిడ్ పరికరాలను తయారు చేయాలని ఈ ప్రాజెక్టు ప్రతిపాదించింది. ఈ కాంపౌండ్ సెమీకండక్టర్ తయారీ వ్యవస్థకు ఏడాదికి 60,000 వేఫర్ల తయారీ, 96 మిలియన్ యూనిట్ల ప్యాకేజింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ప్రతిపాదిత ఉత్పత్తులను క్షిపణులు, రక్షణ పరికరాలు, విద్యుత్ వాహనాలు (ఈవీలు), రైల్వే, ఫాస్ట్ ఛార్జర్లు, డేటా సెంటర్ ర్యాకులు, వినియోగ వస్తువులు, సోలార్ పవర్ ఇన్వర్టర్లలో ఉపయోగిస్తారు.ఒడిశాలోని భువనేశ్వర్‌లో, ఇన్ఫో వ్యాలీలో సమీకృత అధునాతన ప్యాకేజింగ్, ఎంబెడెడ్ గ్లాస్ సబ్‌స్ట్రేట్ యూనిట్‌ను 3 డీ గ్లాస్ సొల్యూషన్స్ ఐఎన్‌సీ (త్రీడీజీఎస్) ఏర్పాటు చేస్తుంది. ఈ యూనిట్ అత్యంత ఆధునిక ప్యాకేజింగ్ సాంకేతికతను భారత్‌కు తీసుకువస్తుంది. ఈ తయారీ కేంద్రంలో పాసివ్స్, సిలికాన్ బ్రిడ్జిలు ఉన్న గ్లాస్ ఇంటర్ పోజర్, త్రీడీ హెటిరోజీనస్ ఇంటిగ్రేషన్ (3డీహెచ్ఐ) మాడ్యూళ్లతో సహా వివిధ రకాల అత్యాధునిక సాంకేతికతలు ఉంటాయి. ఏడాదికి 69,600 గ్లాస్ ప్యానెల్ సబ్‌స్ట్రేట్స్, 50 మిలియన్ అసెంబుల్డ్ యూనిట్లు, 13,200 త్రీడీహెచ్ఐ మాడ్యూళ్లను తయారు చేసే సామర్థ్యం ఈ కేంద్రానికి ఉంటుంది. ప్రతిపాదిత ఉత్పత్తులను రక్షణ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, ఆర్ఎఫ్, ఆటోమేటివ్, ఫోటానిక్స్, కో-ప్యాకేజ్డ్ ఆప్టిక్స్ తదితరమైన వాటిలో ఉపయోగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీ కండక్టర్ తయారీ యూనిట్‌ను దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో లిమిటెడ్ సంస్థ సహకారంతో అడ్వాన్స్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ (ఏఎస్ఐపీ) ఏర్పాటు చేస్తుంది. దీని వార్షిక సామర్థ్యం 96 మిలియన్ యూనిట్లు. ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులను మొబైల్ ఫోన్లు, సెట్-టాప్ బాక్సులు, ఆటోమొబైల్ అప్లికేషన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో ఉపయోగిస్తారు.పంజాబ్‌లోని మొహాలీలో తన ప్రత్యేక సెమీ కండక్టర్ తయారీ యూనిట్‌ను కాంటినెంటల్ డివైజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సీడీఐఎల్) విస్తరించనుంది. సిలికాన్, సిలికాన్ కార్బయిడ్ ఉపయోగించి ఎంఓఎస్ఎఫ్ఈటీలు, ఐజీబీటీలు, షాట్కీ బైపాస్ డయోడ్లు, ట్రాన్సిస్టర్లు తరహా హై పవర్ డిస్క్రీట్ సెమీకండక్టర్ పరికరాలు ఇక్కడ తయారవుతాయి. ఇప్పటికే ఉన్న యూనిట్‌ను విస్తరించడం ద్వారా దీని వార్షిక సామర్థ్యం 158.38 మిలియన్ యూనిట్లకు చేరుకుంటుంది. ప్రతిపాదిత యూనిట్లలో తయారు చేసే పరికరాలు ఈవీలు, వాటి చార్జింగ్ మౌలిక సదుపాయాలతో సహా ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, విద్యుత్ నిల్వ చేసే పరికరాలు, పారిశ్రామిక అప్లికేషన్లు, ప్రసార మౌలిక సదుపాయాల్లో ఉపయోగిస్తారు.దేశంలోనే మొట్టమొదటి వాణిజ్య కాంపౌండ్ తయారీ వ్యవస్థ, అత్యాధునిక గ్లాస్ ఆధారిత సబ్‌స్ట్రేట్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్‌తో సహా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టులతో దేశంలో సెమీ కండక్టర్ల వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుంది.278 విద్యా సంస్థలు, 72 అంకుర సంస్థలకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు అంతర్జాతీయ స్థాయి చిప్ రూపకల్పన సామర్థ్యాలను దేశంలో విస్తరించేందుకు ఉపకరిస్తుంది.ఇప్పటికే 60,000 మందికి పైగా విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రయోజనాలను పొందారు.

## అగ్రసేన్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**సభ్యత్వ నమోదుపై విస్తృత ప్రచారం**

**అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా**



**హైదరాబాద్ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):** అగ్రసేన్ జయంతిని ఘనంగా నిర్వహించడంతో పాటు సభ్యత్వ నమోదుపై విస్తృత ప్రచారం చేయాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అన్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025-27 కాలానికి కేంద్ర కమిటీ సభ్యులు, శాఖల ఆఫీస్ బేరర్ల రెండవ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఈ నెల 14న గురువారం సాయంత్రం 7 గంటలకు సికింద్రాబాద్ ప్యారడైజ్‌లోని అగర్వాల్ సమాజ్ బాంక్వెట్ హాల్‌లో జరుగుతుందని చెప్పారు. కేంద్ర కమిటీ, మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా, సభ్యత్వ రుసుమును ఒక్కొక్కరికి రూ.350 నుండి 2 సంవత్సరాలకు రూ.21 కు తగ్గించడం, ఆ తర్వాత సభ్యత్వ రుసుమును మార్చడానికి , నిర్ణయించడానికి కేంద్ర కమిటీకి అధికారం ఇవ్వడంపై చర్చ జరుగుతుందని వివరించారు. కేంద్ర కమిటీ మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా అగర్వాల్ సమాజ్ ఎన్నికలలో సెంట్రల్ యొక్క పదవీ విరమణ చేస్తున్న అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడికి శాఖల యొక్క పదవీ విరమణ చేస్తున్న అధ్యక్షుడికి ఓటు హక్కు కల్పించడంపై చర్చిస్తామన్నారు. కేంద్ర కమిటీ మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా వ్యాపార సంస్థల యజమానులుగా ఉన్న అగర్వాల్ సమాజ్ సభ్యులకు తమ ఉద్యోగులకు ప్రివిలేజ్ కార్డులను జారీ చేయడానికి అనుమతి ఇవ్వడంపై కూడా చర్చ జరుగుతుందని వివరించారు.

## రెండవ విడత జాతీయ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ





**చేజర్ల ఆగస్టు 12 (వార్తాప్రభ)** మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడి స్కూల్స్ లలో అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్స్ కాలేజీలల్లో మధ్యాహ్నం భోజనానంతరము ఆల్బెండజోల్ మాత్రలు మింగించే కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ ఆల్బెండజోల్ మాత్రల కార్యక్రమం లో భాగంగా చేజర్ల హైస్కూల్ ను సందర్శించడం జరిగినది.పిల్లల్లో శారీరక మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు పరాన్న జీవులు నులి పురుగులు.ఇవి పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను పిల్లలకు అందకుండా ఈ సూక్ష్మక్రిములు గ్రహించి పిల్లలను శక్తిహీనులుగా మారుస్తాయి.దీంతో పోషకాహార లోపం ఆకలి మందగించడం కడుపునొప్పి బుద్ధిమాంద్యం శక్తిహీనత వంటి సమస్యలు వస్తాయి.1-19 వయస్సు ఉన్న పిల్లలు కొందరు పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే ఇంకొందరు నులి పురుగుల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు.చిన్న వయస్సులోనే పిల్లల్లో నులి పురుగులను నివారిస్తే వ్యాధి నిరోధకశక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయ వచ్చునని చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్ డాక్టర్.అంశుధర్ తెలియజేశారు.పిల్లలు ఎప్పటికప్పుడు గోళ్లను కత్తిరించుకోవడం శుభ్రమైన నీటిని తాగడం ఆడుకునేటప్పుడు చెప్పులు ధరించడం ఆహారం తీసుకునే ముందు మల విసర్జన అనంతరం చేతులు కాళ్లు సబ్బుతో కడుక్కోవడం మంచి ఆహారం తీసుకోవడం పండ్లు ఆహార పదార్థాలపై మూతలు ఉంచడం వంటి జాగ్రత్తలు పాటిస్తే నులి పురుగుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని వైద్యాధికారులు డాక్టర్ మెహతాబ్ మరియు డాక్టర్.అంశుధర్ తెలియజేశారు. నులి పురుగుల నివారణ మాత్రలను పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో రెండేళ్ల లోపు చిన్నారులకు సగం మాత్ర (200 ఎంజీ) నీటిలో కలిపి తాగిస్తామని ఏడాది లోపు పిల్లలు గర్భవతులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ మాత్రలు వేసుకోకూడదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ. యం.వెంగయ్య మరియు పి.హెచ్.యన్ నవమణి ఆరోగ్య సహాయకులు మహీంద్రారెడ్డి వై. శివశంకర్ రెడ్డి మస్తాన్ హైస్కూల్ హెడ్మాస్టర్ ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## వైభవంగా సీత్లా పండుగ!!

- పాడిపంటలు సమృద్ధిగా పండాలి
- ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి
- సీత్లా భవాని ఆశీస్సులతో తండా ప్రజలు ఫరిడవిల్లాలి
- బామ్లా నాయక్ తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్





**పెద్దపల్లి/ పాలకుర్తి: ఆగస్టు 12 (వార్తాప్రభ ప్రతినిధి)** పాలకుర్తి మండలంలో గిరిజనులు సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ నేపథ్యంలో బంజారా తెగ ప్రజలు సీత్లా భవానిని ఆరాధిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బామ్లా నాయక్ తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగలో ఆయన మాట్లాడుతూ..... కలరా వంటి అంటువ్యాధులు రాకుండా, పశువులు, పంటలు వృద్ధి చెందాలని కోరుకున్నామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సీత్లా భవానిని పూజించి, నైవేద్యాలు సమర్పించి, సాంప్రదాయ నృత్యాలు చేశారు భక్తులు. ఈ పండుగ ద్వారా పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రవీణ్ కుమార్ భద్రాద్రి జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేయాలని జడ్జి వసంత్ పాటిల్ తెలిపారు ప్రమాదాల నివారణ, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన పలు అంశాలపై ఎస్సై ప్రవీణ్ కుమార్ తో అన్నారు

## అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతీక గా గచ్చిబౌలి డివిజన్

**ఐదు కోట్లకు పైగా విలువైన అభివృద్ధి కార్యక్రమాలను కార్పోరేటర్ వి. గంగాధర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 12 (వార్తాప్రభ)** :శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 5 కోట్ల 42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణమ పనులకు మరియు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణమ పనులకు మంగళవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియుపీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.మొదటగా గుల్మోహర్ పార్క్ కాలనీ లో రూ.1కోటి 23 లక్షలతో సీసీ రోడ్లు,లక్ష్మి విహార్ ఫేజ్ 1 కాలనీ లో రూ.85.00 లక్షలతో సీసీ రోడ్లు,నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.58.00 లక్షలతో సీసీ రోడ్లు మరియు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్,గోపనపల్లి లో గల మంజీర డైమండ్స్ హైట్స్ లో రూ.75.00 లక్షలతో సీసీ రోడ్లు,టీఎన్జీవోస్ కాలనీ లో రూ.40.00 లక్షలతో సీసీ రోడ్లు,నానక్ రామ్ గుడా లో రూ.35.00 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్,ఖజాగుడ లో రూ.12.00 లక్షలతో సీసీ రోడ్లు,రాయదుర్గం లో రూ.1కోటి 14 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపు తున్నామని అన్ని అన్నారు.మన నగరాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని,రానున్న రోజుల్లో మౌలిక సదుపాయాల కోసం మరిన్ని నిధులు కేటాయించి,గచ్చిబౌలి డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను వేగవంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,అభివృద్దే ధ్యేయంగా గత నాలుగు సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులతో గచ్చిబౌలి డివిజన్‌ను మోడ్రన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దామని, రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో ఆదర్శవంతమైన డివిజన్‌గా మారేందుకు కృషి చేస్తానని తెలిపారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.ప్రతీ బస్తీ,కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు,రోడ్లు,కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానులు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవులను బాధ్యతగా భావించాలి

**అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సుజనా చౌదరి**




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ళ తిరుమలేశ్వర రావు తో పాటు ఏపీ లో నామినేటెడ్ పదవులు పొందిన ప్రతి ఒక్కరికి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ ( సుజనా చౌదరి) అభినందనలు తెలిపారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పనిచేయాలని కోరారు. ఏపీలో నామినేటెడ్ పదవులను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. తాజాగా 31కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ గా కాసునూరి నాగుల్ మీరా, ఆంధ్రప్రదేశ్ నగరాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా మరుపిళ్ల తిరుమలేశ్వర రావు , ఏపీ నాగవంశం సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఎరుబోతు రామనారాయణ రావు నియమితులయ్యారు. వారికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలన్నారు..

## యువశక్తితోనే దేశ భవిష్యత్తు

**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం**






**శేరిలింగంపల్లి,ఆగస్టు 12 (వార్తాప్రభ):**అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ రిటైర్డ్ ప్రిన్సిపాల్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల విచ్చేసి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2000వ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 12నాడు ఒక ప్రత్యేక నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు అంతకు మించి స్థానిక యువత చర్యలు అనే నినాదంతో నిర్వహిస్తున్నారు.దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం యువతకు సంబంధించిన సమస్యలు, విద్యా, ఉపాధి,శిక్షణ,రాజకీయ, సాంస్కృతిక,సామాజిక,ఆర్థిక రంగంతో సహా వివిధ రంగాలలో యువత ప్రాధాన్యతను గురించి తెలియజెప్పటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు.యువశక్తితోనే ఏ దేశ ప్రగతియైన ఆధారపడి ఉంటుంది.యువత అంటే ఎనర్జీ, ట్రిగ్గర్ నొక్కిన తరువాత దూసుకెళ్ళేందుకు సిద్ధంగా ఉండే బుల్లెట్ లాంటి వారే యువత అని అన్నారు.వాళ్ల అలోచనలు మెరుపు వేగం,చేతలలో చురుకుదనం,తలచుకుంటే ఏదైనా చేసి చూపించే సత్తా వాళ్ళ స్వంతం.నేటి యువతను బట్టి రేపటి భవిష్యత్తు ఉంటుందనీ పలువురు పేర్కొన్నారు.యువత బాధ్యతతో మెలగాలనీ.తమ కుటుంబాలను,సమాజాన్ని, దేశాన్ని కాపాడాలనీ ఈనాడు సమాజంలో శాస్త్ర,సాంకేతిక రంగాలలో క్రొత్త,క్రొత్త సాంకేతికత వచ్చింది.ఆ సాంకేతికతలను అందిపుచ్చుకొని విద్యా, ఉపాధి రంగాలలో పురోభివృద్ధి సాధించాలంటే ఏకాగ్రత,పట్టుదల,కృషి ఎంతైనా అవసరమన్నారు..ప్రపంచంలో యువశక్తి అధికంగా ఉన్న దేశాలు ఇండియా,చైనా,ఇండోనేషియా, యూ.ఎస్.ఏ,పాకిస్థాన్,నైజీరియా,బ్రెజిల్,బంగ్లాదేశ్.భారతదేశం కూడా అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే అత్యధిక యువశక్తి ఉన్న భారతదేశంలో ప్రభుత్వాలు ఒక దశ,దిశ నిర్దేశించి యువశక్తిని వినియోగించుకోవాలి.అలాగే యువత కూడా ప్రపంచ స్థాయిలో ఉన్న యువతకు ధీటుగా మనదేశ యువత కూడా అన్ని ఉపాధి రంగాలలో పోటీ పడి నూతన సాంకేతికతతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే మన దేశం కూడా పురోగాభివృద్ధి చెందుతుందని అన్నారు.యువత విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అభ్యసించడంతో పాటు దురలవాట్లకు దూరంగా ఉండట, శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగా,ధ్యానం,ఆధ్యాత్మికతను అలవరచుకోవడం మరియు పౌష్టికాహారం తీసుకొని యువత అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెంది దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలి.దీనికి తల్లిదండ్రులు,పౌర సమాజం,అధ్యాపకులు,ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది అని పేర్కొన్నారు.ఈ సందర్భంలో విద్యార్థిని,విద్యార్థుల చేత చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని,జాతీయ సమైక్యతను,సమగ్రతను కాపాడుతూ దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రావు, ప్రభాకర్,నర్సింహులు, విద్యార్థిని,విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది గురునాధంకు ఘనసన్మానం

**విజయవాడ ఆగస్టు 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీనియర్ న్యాయవాది, మాజీ బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ స్టాండింగ్ కౌన్సిల్ చైర్మన్ వి.గురునాథం బార్ అసోసియేషన్లో ఎన్రోల్మెంటు అయ్యి 50 సంవత్సరాలు పూర్తిచేసిన సందర్భంగా న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. మంగళవారం బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు ఏకే భాషా మాట్లాడుతూ ఎంతోమంది న్యాయవాదులకు మార్గదర్శిగా ఉంటూ, జూనియర్ న్యాయవాదులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్న గొప్పన్యాయవాదిగా అభివర్ణించారు. మరో సీనియర్ న్యాయవాది శిష్టా హనుమత్ ప్రసాద్ మాట్లాడుతూ బిబిఎతో పాటు మున్సిపల్ కార్పొరేషన్లో కూడా ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, ఒక సాధారణ న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించి, న్యాయవాద వృత్తికే వన్నె తెచ్చారని, ప్రస్తుత జూనియర్ న్యాయవాదులు ఆయనను ఒక రోల్మెడల్గా తీసుకోవాలని కొనియాడారు. ప్రస్తుతం అనేక ఉన్నత పదవులలో వున్న ఎంతోమంది న్యాయవాదులు ఆయన దగ్గర శిష్యరికం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాంటి వ్యక్తి మన బార్ మెంబర్ అవ్వడం మనకెంతో గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కనిశెట్టి వెంకట రంగారావు, ఉపాధ్యక్షులు పిల్లా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ వరహాలక్ష్మి, ట్రెజరర్ ముద్దాడ సత్యనారాయణ, లైబ్రరీన్ కంచర్ల త్రినాధ్ కుమార్, మహిళా కార్యదర్శి అనురాధ స్పోర్ట్స్ సెక్రెటరీ పలగాని రవి బాబు మరియు సీనియర్ న్యాయవాదులు బార్ కౌన్సిల్ మెంబర్స్ పాల్గొని సత్కరించారు.

# మేనత్తను కత్తితో పీక కోసి పరారైన మేనల్లుడు..

**-ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మేనత్త మరియమ్మ**



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని వెంగనాయకుని పాలెం గ్రామం లో మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన రౌడీ షీటర్ ముల్లగిరి నరేంద్ర తన మేనత్త అయిన యాదాల మరియమ్మ (49) ను కత్తి తో గొంతు కోసి తల గోడకేసి కొట్టి పరారీ అయ్యాడు. ఆమెను నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్ కు బంధువులు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మరియమ్మ పరిస్థితి విషమంగా ఉండటం తో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించారు. విషయం తెలుసు కున్న ఎస్ ఐ అర్జున్ సంఘట స్థలం కు వెళ్లి పూర్తి వివరాలు తెల్సు కున్నారు. హత్య ప్రయత్నం కేసు గా నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పెనుగంచిప్రోలు ఎస్ ఐ అర్జున్ తెలిపారు. స్థానికులు చెప్పిన వివరాల మేర కు మేనత్త, మేనల్లుడు మధ్య ఉదయం డబ్బులు విషయ మై చిన్న గొడవ జరగగా అదే అదనుగా ఎవరూ లేని సమయంలో కత్తి తో పీక కోసి,తలను గోడకు గుద్ది పరార్ అయినట్లు తెలిపారు. ఇతను గత 2024 సంవత్సరం, జనవరి 27 న తన కన్న తండ్రి ముల్లగిరి. వెంకటేశ్వర్లు ను రాత్రి సమయంలో పడుకున్న తండ్రి ని తల్ల పై రుబ్బు రోలు తో కొట్టి హత్య చేశాడని, ప్రస్తుతం ఇతను బెయిల్ పై ఉంటున్నాడని ఎస్ ఐ అర్జున్ తెలిపారు. ఈ ఆగత్యానికి పాల్పడిన ముల్లగిరి నరేంద్రని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు..

# లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ త్రీమెన్ కమిటీ పదవీ బాధ్యతలు స్వీకరణ



**కోడూరు,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రీమెన్ కమిటీ చైర్మన్ గా కోట సుబ్బారావు, సభ్యులుగా నల్లూరి చిన్నభూశంకరరావు, ఉప్పల కోటేశ్వరరావు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన చైర్మన్ కోట సుబ్బారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, మచిలీపట్నం ఎంపీ బాలసౌరి కు కృతజ్ఞతలు తెలియజేసి తనపై నమ్మకంతో తనకు కేటాయించిన పదవికి వన్నెతెచ్చేలా కృషి చేస్తానని రైతులందరికీ అందుబాటులో ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో చిట్టిపోలు సుబ్బారావు, పంచాయతీ సర్పంచ్ యర్రం శెట్టి శ్రీ దుర్గా సిబ్బంది కడవకల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 13వ ప్రపంచ ఏనుగుల దినోత్సవం



**పోడూరు,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** పురాణాలు, ఇతిహాసాలలో 'గజరాజు' గా పేరుగాంచిన ఏనుగులను కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని హెచ్ యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం 13వ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ కొందరు ధనాపేక్షతో విలువైన ఏనుగు దంతాలు, ఇతర శరీర భాగాల కోసం ఏనుగులను చంపడం వల్ల క్రమంగా ఏనుగుల సంఖ్య తగ్గిపోతుందని, ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో థాయిలాండ్ కి చెందిన ఫ్యాట్రిసియా సిమ్స్, ఎలిఫెంట్ రీఇంట్రోడక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగష్టు 12వ తేదీన ప్రపంచ ఏనుగుల దినోత్సవంని ప్రకటించి 2012 నుండి నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం సూర్య కుమార్ ఏనుగు పప్పెట్ తో పప్పెట్ షో చేసి విద్యార్థులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి నాయకుడు దొడ్ల జోగేశ్వరరావు మృతి

**● భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి,సాతులూరి శివ నాగ రాజా కుమారి లు**



**గన్నవరం,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం అజ్జంపూడి గ్రామానికి చెందిన వైయస్సార్సీపి నాయకుడు దొడ్ల జోగేశ్వరరావు అనారోగ్యంతో నిన్నా మరణించారు. ఈ రోజు అజంపూడి గ్రామంలో ఆయన భౌతిక దేహానికి గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి, గన్నవరం మండలం వైస్ యం పి పి సాతులూరి శివ నాగ రాజ కుమారిలు పూలమాల మరియు వైయస్సార్సీపి జెండాను వేసి నివాళి అర్పించారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ జోగేశ్వరరావు మృతి ఈ గ్రామంతో పాటు మండల పార్టీకి తీవ్ర లోటు జరిగిందన్నారు. ప్రస్తుతం పార్టీ నిర్బంధకాలంలో కూడా తనని ఏ టైంలో పిలిస్తే ఆ టైంలోకూడా ఎవరికి భయ పడకుండా పాల్గొన్నారని అన్నారు. ఆ గ్రామంలోని ప్రతి సమస్య నా దృష్టికి కూడా తీసుకు వచ్చేవారని అన్నారు. జగన్, వంశీ లు అంటే చాలా అభిమానంగా ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దొడ్ల స్వర్ణ కుమారి,మాలమహానాడు రాష్ట్ర నాయకుడు మెండెం రాంబాబు, వైయస్సార్సీపి జిల్లా నాయకుడు నిడమర్తి రామారావు, వైయస్సార్సీపి జిల్లా నాయకుడు సాతులూరి మ్యారీ, గ్రామ సర్పంచ్ కంచర్ల చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు

**● ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ 4 వరకు దేవస్థానంలో శ్రీ గణపతి నవరాత్ర మహెూత్సవాలు**

**గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** పట్టణం మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్దశి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హెూమ పూజల్లో 137మంది దంపతుల జంటలు.. భక్తులు పాల్గొని పూజలు చేశారు. వేద పండితులు పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం.. హెూమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు, చైర్మన్ సాయన రాజేష్ లు తెలిపారు తెలియజేశారు. ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు దేవాలయంలో శ్రీ గణపతి నవరాత్ర మహెూత్సవాలు ఆధ్యాత్మిక, పూజ, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. స్వామివారి ఉత్సవాల విజయవంతానికి భక్తులందరూ సహకరించాలని ఈవో వాసు, చైర్మన్ రాజేష్ విజ్ఞప్తి చేశారు. హెూమ పూజల్లో ధర్మకర్తల కమిటీ సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమణమూర్తి, శలంకాయల లీలా కుమారి,



వీరమాచనేని శైలజ, పోతురాజు, విజయలక్ష్మి, శాసుపల్లి శారద, జి.కనకదుర్గ, ప్రధాన అర్చకుడు కపిలవాయి గోపాల శాస్త్రి, ఉద్యోగి పోలవరపు మురళి, సిబ్బంది జె.వి. నారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు, వేద పండితులు పాల్గొన్నారు.

# ఏఎన్ఆర్ కళాశాలలో గ్రంథపాలకుల దినోత్సవం

**-గుడివాడ మండలం చౌటపల్లి గ్రంథాలయంలో రంగనాథన్ జయంతి వేడుకలు..**





**గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ డా. ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని గ్రంథాలయ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రతి సంవత్సరము జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి డా. ఎస్.ఆర్. రంగనాథన్ చేసిన కృషి అజరామరమైనదని కొనియాడారు మరియు సామాజిక అభివృద్ధిలో గ్రంథాలయ అధికారుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. విద్యార్థులు ప్రతీ రోజు గ్రంథాలయములో గల పుస్తకాలు, దిన పత్రికలు, జర్నల్స్ చదువుకునే అలవాటు చేసుకోవాలని చెప్పారు. కళాశాల వైస్-ప్రిన్సిపాల్ అండ్ గ్రంథాలయాధికారిణి బి.ఎస్.ఎస్. పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు, వార్త పత్రికలు చదువుకునే అలవాటు నిత్యం కొనసాగించాలని అప్పుడే వారు మిగతా విద్యార్థుల కంటే జ్ఞాన సముపార్జనలో మెరుగుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎల్. ఆర్. కె. ప్రసాద్, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె. ఎస్. అప్పారావు, డి.ఎస్. ప్రత్యూష, ఎ. సుకీల, సి.హెచ్. ప్రకాష్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చౌటపల్లి గ్రంథాలయ నిర్వాహకుడు రత్నచంద్ర ఆధ్వర్యంలో.. :** గుడివాడ మండల పరిధిలోని చౌటపల్లిలోని శ్రీ అట్లూరి వెంకటరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు చౌటపల్లి గ్రామ గ్రంథాలయ నిర్వాహకులు రత్న చంద్ర లు మాట్లాడుతూ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గురించి గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచిన రంగనాథ్ గారు గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీ లక్ష్మి లు వివరించడం జరిగింది. ఈ క్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు స్టేషనరీ ఐటమ్స్ ఉచితంగా అందజేశారు. తొలుత ఉదయం గుడివాడ మండలం కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ శాఖా గ్రంథాలయం చౌటపల్లి నందు పద్మశ్రీ ఎస్ ఆర్ రంగనాథన్ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది.

# గుడివాడ -ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ గ్రంథాలయ దినోత్సవం..

**గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల లో ఎస్సార్ రంగనాథన్ జయంతి సందర్భంగా గ్రంథాలయ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి తొలి పలుకులు గ్రంథాలయ అధికారి యన్. శరత్ కుమార్ వ్యాఖ్యాతగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. రవీంద్ర బాబు పాల్గొని గ్రంథాలయ యొక్క ప్రాముఖ్యత మరియు గ్రంథాలయ ఉపయోగాలు గురించి విద్యార్థులకు



తెలియచేసారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ఆండాళమ్మ కళాశాల లో లైబ్రేరియన్ గా ప్రారంభించి, వటవృక్షంలా నేడు ఆదిత్య విద్యా సంస్థలు విస్తరించడానికి, వారు ఎదగడానికి, వారి కృషితోపాటు గ్రంథ పఠనం కూడా ఒక కారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం, ఎన్ఎస్ఎస్ అధికారి సతీష్ చంద్ర, కో-ఆర్డినేటర్ జి.జీవన్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పత్రికల ఎంపెనెల్మెంట్ నిరంతర ప్రక్రియ

**-సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత వెల్లడి**

**విజయవాడ, ఆగష్టు 12 (వార్తాప్రభ) :** పత్రికల ఎంపెనెల్మెంట్ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత తెలిపారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఎంప్లానెల్మెంట్ ప్రక్రియ సమావేశం ప్రతి సంవత్సరం ఏప్రిల్,నవంబర్ నెలలో జరుగుతుందన్నారు. మంగళవారం మధ్యాహ్నం సమాచారం శాఖ కార్యాలయంలో తనను కలిసిన ఆంధ్రప్రదేశ్ ఎంపెనెల్మెంట్ న్యూస్ పేపర్స్ అసోసియస్ ప్రతినిధులు వీర్ల శ్రీరామ్ యాదవ్, మల్లెల శ్రీనివాస్ రావు , వల్లూరు .ప్రసాద్ కుమార్ లతో సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పత్రికలకు తగు ప్రోత్సాహం అందించాలని ఆలోచనతో గతంలో ఆగిపోయిన ఎంపెనెల్మెంట్ ప్రక్రియను త్వరగ ప్రారంభించి చిన్న పత్రికలు నిలబడేందుకు సహకరిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ గా ఉండి ఇంతవరకు ఎంపెనెల్మెంట్ చేసుకొని పత్రికల పబ్లిషర్స్ ఈ అవకాశం ఉపయోగించుకుని పబ్లిషర్స్ తక్షణమే తమ ఎంపెనెల్మెంట్ కోసం అవసరమైన డాక్యుమెంట్స్ తో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో అధికారుల తనిఖీ అనంతరం కొన్ని పత్రికలకు ఎంపెనెల్మెంట్ అయిందని, మరికొన్ని పత్రికలకు వివిధ కారణంగా అవలేదని అవి సరి చేసుకుని వస్తే ఆ పత్రికల ఎంప్లానెల్మెంట్ కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేయని వారు తక్షణమే తమకు ఎంపెనెల్మెంట్ కు దరఖాస్తు చేయాలని అడిషనల్ డైరెక్టర్ తెలిపినట్లు. ఆంధ్రప్రదేశ్ ఎంపెనెల్మెంట్ న్యూస్ పేపర్స్ అసోసియస్ ప్రతినిధులు పేర్కొన్నారు



జనసేన గుడివాడ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానం పాలకవర్గం కమిటీ సభ్యులు.. స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు కొత్తగా ఏర్పడిన వినాయక స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ సాయన రాజేష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అందరూ కలిసి గుడివాడ జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ ని కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున నాకు అవకాశం కల్పించిన స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము మరియు బూరగడ్డ శ్రీకాంత్లకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానమును మరింత అభివృద్ధి చేస్తామని, ఇందుకు కూటమి నాయకులు, ప్రజల సహకారం అందించాలని కోరారు.

-గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :

# పెరికీడు సర్పంచిగా తవ్వా మూర్తి చేసిన సేవలు ఎనలేనివి : మిత్ర బృందం



**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 12 (వార్తాప్రభ) :** సేవకు పరమార్థంగా నిలిచిన అజాత శత్రువు, మరచిపో లేని మహెూన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి , పెరికీడు మాజీ సర్పంచ్ తవ్వా హేమేశ్వర నరసింహ మూర్తి రెండవ వర్ధంతి హనుమాన్ జంక్షన్ లోని ఆశా జ్యోతి హేండికేప్డ్ వెల్ఫేర్ సొసైటీ లో మంగళవారం నిర్వహించారు. మూర్తి మిత్ర బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యాంగ బాలలకు స్వీట్స్, ఫ్రూట్స్ అందజేసి మధ్యాహ్నం విందుభోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూర్తి లేనిలోటు కుటుంబ సభ్యు లకే కాకుండా గ్రామాభివృద్ధికి తీరని లోటని, ఆయన మరణించి రెండేళ్లైనా జీవించి ఉన్నట్లే ఉందని పలువురు మిత్రులు పేర్కొన్నారు. పెరికీడు సర్పంచ్ గా పనిచేసిన కాలంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరిం చుకున్నారని గ్రామ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదిం చుకున్న మూర్తి చిరస్మరణీయుడని పలువురు మిత్రులు పేర్కొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** జాతీయ జెండా తిరంగా యాత్ర నిర్వహించిన బిజెపి పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు.. స్థానిక చౌదరి పేటలో శిరీష ఫౌండేషన్ ట్రస్ట్ నందు చిన్నారి పిల్లలతో జాతీయ జెండా తిరంగా యాత్ర కార్యక్రమం చేపట్టిన గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలుపుమేరకు 76వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ గుడివాడ రెండవ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ నాయకత్వంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని గుడివాడ పట్టణంలోని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ జిల్లా నాయకులు మరియు అధికార ప్రతినిధి వాసిరెడ్డి మనోజ్ లు పాల్గొని జాతీయ జెండాలతో తిరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శలంకాయల లీల కుమారి, నాయకురాలు బోనం గోపిక, మాకాన్ని జనార్దన్, రాంబాబు శీలం శంకర్రావు లు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు దిశగా.. వినూత్న యత్నం..

**● ప్రజలు చెత్త పోస్తున్న ప్రాంతాల్లో సిమెంట్ బల్లల ఏర్పాటు.. హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు..**



**గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** పట్టణంలో పురపాలక సంఘం చెత్త నిర్మూలనకు ఓ వినూత్న కార్యక్రమం చేపట్టింది. ప్రజల ఆలోచనల్లో మార్పు తేవడానికి కార్యాచరణ చేపట్టారు. ముఖ్యంగా గుడివాడ పట్టణం లోని 51 ప్రాంతాల్లో చెత్త వేస్తున్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దుర్భరంగా తయారవడంతోపాటు తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడి ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో గుడివాడ పురపాలక సంఘం కమిషనర్ సింహాద్రి మనోహర్ ఓ నూతన ఆలోచన చేశారు. పురపాలక సంఘ స్థలాలు ఖాళీగా ఉండడంతో.. ప్రజలు తమ ఇళ్లల్లోని చెత్తను చెత్తబండ్లకు ఇవ్వకుండా వాటిల్లో పారబోయడం అలవాటుగా మార్చుకున్నారని తెలుసుకున్నారు. ఆ స్థలాలను ప్రజాపయోగంగా మార్చితే ప్రజల ఆలోచనలో మార్పు వస్తుందని భావించారు. ఈ క్రమంలో పట్టణంలోని 17వ వార్డులో ప్రజలు చెత్త పోస్తున్న ప్రాంతాన్ని పురపాలక సంఘం పూర్తిగా శుభ్రం చేసి.. ఆ స్థలంలో పదిమంది కూర్చునేలా సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. ఫలితంగా ప్రజల ఆలోచన మారింది. ఈ సందర్భంగా టిడిపి ఇంఛార్జి మరీదు రోహిణ్కుమార్ మాట్లాడుతూ చెత్త లేని గుడివాడ లక్ష్యంగా కృషిచేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మున్సిపల్ కమీషనర్ సింహాద్రి మనోహర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మరీదు కరుణ కుమారి, సీనియర్ టిడిపి నాయకులు దేవరపల్లి కోటి, మద్దూరు ప్రభాకర్, మెరుగుమాల రంగారావు, శొంఠి కోటయ్య, ముప్పిడి ఉమా, సచివాలయ అడ్మిన్ నీహారిక, మహ్మద్ యాసిన్, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల,దేవాలయ సమీపంలో ఉన్న బెల్టు షాపుని తొలగించండి



**కోడూరు, ఆగష్టు 12 (వార్తాప్రభ) :** కోడూరు శివారు దింటి మేరక గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, దేవాలయం సమీపంలో ఉన్న బెల్టు షాపును తొలగించాలని గ్రామస్తులు కోరుచున్నారు. మంగళవారం కోడూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇన్చార్జి తహసిల్దార్ సౌజన్య కిరణ్మయి కి వినతి పత్రం అందించారు. గ్రామానికి చెందిన ఒకరు వంతెన ప్రక్కన, పాఠశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి దానిలో బడ్డీ కొట్టును ఏర్పాటు చేసి బెల్టు షాపును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు పాఠశాల, దేవాలయం సమీపంలో మద్యాన్ని అమవద్దని ఎన్నిసార్లు హెచ్చరించిన పట్టించుకోవటం లేదని వినతి పేర్కొన్నారు. మురళీకృష్ణ కు గతంలో ప్రభుత్వం వారు నివేశ స్థలాన్ని కేటాయించారని ఆ స్థలంలో నివసించకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలోని ఆక్రమణలు తొలగించి, గ్రామస్తులకు అవసరాలకు ఉపయోగపడే లా ఆ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, లంకె రవి, పోనమాల వెంకటేశ్వరరావు, లింగం వేణు, తిరుమల శెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు నిద్ర పట్టకుండా చేస్తున్న ఎస్ఐ అర్జున్....

**-గంటల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకుంటున్న ఎస్ఐ అర్జున్....**



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థ నేడు ఉపయోగకరంగా మారిందనీ ప్రజలు అంటున్నారు. ఎస్సై అర్జున్ వల్లే నిఘా వ్యవస్థ ఏర్పడిందని కేసుల పరిష్కారానికి కూడా అదే మార్గం చూపటం సంతోషంగా ఉందని కొనియాడుతున్నారు. పెనుగంచిప్రోలు మండల పరిధిలోని వెంగనాయకునికి పాలెం లో మంగళవారం మేనత్తపై దారుణంగా దాడి చేసిన మేనల్లుడ్ని గంటల వ్యవధిలోని పట్టుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో ఎస్ఐ అర్జున్ మాట్లాడుతూ వెంగనాయకుని పాలెంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ యాదాల మరియమ్మ భర్త రాం బాబు గ్రామంలో నివసిస్తూ ఉంటారు. మరియమ్మకు వరుసకు మేనల్లుడు అయిన ముల్ల గిరి నరేంద్ర కు మరియమ్మకు డబ్బు దగ్గర తలెత్తిన వివాదం కోపానికి గురైన ముల్లగిరి నరేంద్ర కాయగూరలు కట్ చేసే కత్తితో మెడపై దాడి చేసి పారిపోయాడు. గాయపడిన మరియమ్మను చికిత్స కోసం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొని వెళ్లగా వారు విజయవాడకు పంపించడం జరిగింది. ప్రాణాపాయ స్థితిలో లేరు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు, గతంలో కూడా నిందితుడు ముల్లగిరి నరేంద్ర తన తండ్రిపై విచక్షణారహితంగా కొట్టి చంపేయడం జరిగింది. ఆ యొక్క కేసులో జైలుకు వెళ్లి వచ్చి రాగానే తండ్రి లేదనే ఉద్దేశంతో మేనత్త ఆదరించగా ఆమెపై కూడా విచక్షణారహితంగా దాడి చేశాడు వెంటనే అతనిని మూడు బృందాలుగా ఏర్పడి నందిగామ ఏసిపి తిలక్ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిందితున్ని రెండు గంటల వ్యవధిలోనే పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ అర్జున్

# కొనకళ్ళ ట్రస్ట్ సభ్యుడు శివ రక్తదానం




**గుడివాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గుడివాడ గుడివాడ ముబారక్ సెంటర్ నివాసి గౌసియా బేగం వయసు 40 సంవత్సరాలు రక్తహీనత గురై విషమ పరిచితుల్లో గుడివాడే ఏరియా హాస్పిటల్ జాయిన్ చేశారు. డాక్టర్లు ఎ పాజిటువు రక్తము కావాలని చెప్పారు. బ్లడ్ బ్యాంకులో ఉన్నది ఇస్తాము వేరే గ్రూపు ఏదైనా ఇవ్వాల్సిందే అని చెప్పారని పేషంటు తల్లి మల్లియ బేగం ఫోన్ చేసి నాకు పరిస్థితి వివరించారు. వెంటనే మా ట్రస్ సభ్యుడు ఆర్టిసికాలనీ నివాసి పెయ్యల శివ వెళ్లి రక్తదానము చేసినారు. పేషెంట్ కులాసా సకాలంలో చేసిన శివని గౌసియా బేగం కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు.

# దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేం

● మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో ఉద్యోగ అవకాశాలు ● వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ఆధునిక వ్యవసాయానికి సూచిక ● కుమార్ విశ్వజీత్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి




**విజయవాడ, ఆగష్టు 12 (వార్తాప్రభ) :** మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్, కోరమాండల్ ఇంటర్నేషనల్ మరియు దక్ష డ్రోన్స్ ఆధ్వర్యంలో హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళ్ళు ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించవచ్చాన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటుపడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. డ్రోన్ల వినియోగంలో కోరమాండల్ కల్పిస్తున్న అవకాశాలను వారు ఉపయోగించుకోవాలని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు. కోరమాండల్ కంపెనీ, మాజీ సైనికోద్యోగులు ఇద్దరూ దీన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని వివిధ రంగాల్లో పునర్ నిర్మిస్తున్నామన్నారు. డ్రోన్ల వినియోగంతో అటు కంపెనీకి, ఇటు మాజీ సైనికోద్యోగులకు కూడా మంచి జరుగుతుందన్నారు. రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంటులో ఖాళీలను భర్తీ చేయనున్నారన్నారు. మన డిపార్ట్ మెంట్ కు సంబంధించిన విషయాలు హోమ్ శాఖకు వెళ్లిన వెంటనే హోంశాఖ కార్యదర్శి స్పందిస్తూ పూర్తిచేస్తున్నారన్నారు. మాజీ సైనికోద్యోగులు పిల్లలను పోషించే సమయంలో పెన్షన్ పై జీవితాన్ని నెట్టుకొస్తున్నారని, ఎక్కువ మంది 35 సంవత్సరాల వయస్సుకే దేశం కోసం సర్వీసు నుంచి డిశ్చార్జి చేస్తున్నారన్నారు. వేరే ఆదాయం పెంచుకునేలా చూసుకోవాల్సిన అవసరం మాజీ సైనికోద్యోగులకు ఏర్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిద సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాల్సిన అవసరం వీరిపై ఉందన్నారు. కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో దక్ష డ్రోన్స్ ఉచిత శిక్షణ తీసుకుని మరోసారి దేశానికి, రాష్ట్రానికి సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్స్ ను వ్యవసాయ రంగంలోనే కాకుండా ఎన్నో విధాలుగా ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు. దక్ష డ్రోన్స్ సీఈవో సమీర్ సచిదానంద మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో డ్రోన్ల ద్వారా ఆధునిక వ్యవసాయం చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. మాకు ఇక్కడ అవకాశం కల్పించారని దాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఆరెంటియస్ టెక్ సర్వీసెస్ ఎండీ ఆదిత్య మనోహర్ మాట్లాడుతూ డ్రోన్ల టెక్నాలజీలో మెలుకువలను ఉపయోగించే పద్దతులను మాజీ సైనికోద్యోగులకు అందిస్తామన్నారు. స్వాగతోపన్యాసం చేసిన సీవోవో కె. శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ డ్రోన్ ల గురించి అవగాహన కల్పించటం, ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహకరించే అగ్రగామి సంస్థ ఆరెంటియస్ టెక్ సర్వీసెస్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. సత్య ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డా. కె. కళ్యాణ వీణ, మాజీ సైనికోద్యోగులు, తదితరలు పాల్గొన్నారు.

# ఈ స్థలం నాది అడిగేది ఎవరు..?

● ఖాళీ స్థలం కనిపిస్తే చాలు తిష్ట వేస్తుందట..!
● 200 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన ఓ లేడీ కిలాడి..!
● 60 గజాల పట్ట స్థలం చూపించి 200ల గజాల ప్రభుత్వ స్థలానికి ఎసరు..!
● అంతా రెవెన్యూ అధికారుల మాయ అంటున్న స్థానిక ప్రజలు..
● ఈ ఆక్రమణలో ఎవరి వాటా ఎంత..?
● హైడ్రా అధికారులు వెంటనే స్పందించాలి...!






**కుత్బుల్లాపూర్,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** రాను రాను రాజీవ్ గృహకల్ప లో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతుంది ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు మాత్రం తమ చేతులు తడిస్తే చాలు కబ్జా కోరులను అలాగే వదిలేస్తున్నారు. తాజాగా రాజీవ్ గృహాలకు సంబంధించిన సర్వే నంబర్ 348/1 పంప్ హౌస్ పక్కనే ఉన్నటువంటి ప్రభుత్వ ఖాళీ స్థలంలో చిన్న డబ్బా వేసుకొని జీవనం సాగిస్తున్నట్టు నటిస్తూ పక్కనే వున్న దాదాపు 200 గజాల స్థలాన్ని ఆక్రమించి ఎక్కడో అంజయ్య నగర్ లో ఉన్న పట్టాని చూపిస్తూ అధికారుల కళ్ళు కప్పి ఇల్లు నిర్మించుకుంది ఓ కబ్జా కోరి, ఆ స్థలం చాలదు అన్నట్టుగా ఇంతింత రమ్మంటే జాగంత నాదే అన్నట్టుగా పంప్ హౌస్ కి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ పక్కన ఉన్న స్థలం కూడా వదలకుండా ఆక్రమించుకుంది. గతంలో స్థానిక ప్రజలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అంతలోనే తను బదిలీ కాగా ఆ ఫిర్యాదును పట్టించుకునే నాధుడు లేక పోయారు. ప్రస్తుతం ఉన్న అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ కబ్జా కోరి ఒకచోట కబ్జా చేయడం దానిని విక్రయించడం మరొకచోట కజ్జా చేయడం దానిని కూడా విక్రయించడం పరిపాటిగా మారింది. తనకెంత ఉన్న ఇక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ప్రభుత్వ స్టలం లో టీష్ట వేసి కబ్జాలకు పాల్పడుతుందని అక్కడున్న స్థానికులు ఆరోపిస్తున్నారు. మరి ఇంత జరుగుతున్నావు అధికారుల కళ్ళకు మాస్కులు పెట్టుకున్నారా అనేది. కబ్జాలకు సహకరిస్తున్న అధికారికి తెలియాలి.

# ఘనంగా బీపీ మండల్ జయంతోత్సవం..

● ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంబీసీ చైర్మన్ జేరుపాటి జైపాల్ ● తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జయంతి వారోత్సవాలు.....



**హైదరాబాద్,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు సీనియర్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ ద్వారా బీపీ మండల్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. బిపి మండల్ జయంతి వారోత్సవాలు జరుపుకుంటున్న క్రమంలో ఈరోజు లింగంపల్లి బీసీ కార్యాలయం ఎంబిసి చైర్మన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్ బి పి మండల్ గారి చిత్రపటానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. మరియు తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బృందం కూడా పూలదండతో పూలతో సత్కరించి గొప్పగా నివాళులర్పించారు. బిపి మండల్ జిందాబాద్ బీపీ మండల్ అమర్హై హై బిపి మండల్ ఆశయాలను సాధిస్తాం బీపీ మండల్ యొక్క 40 సిఫారసులను సరైన మార్గం ప్రకారం పార్లమెంట్ ద్వారా అమలు చేయాలి అని నినాదాలతో జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ సంతోషంతో నివాళులర్పించారు. బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా బిపి మండల్ గారి 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం కొరకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీ లం దరి యొక్క ఓట్లతో అధికారం సాధించాలని భారత సమాజంలో ధనవంతులు నిరుపేదల మధ్య అంతరాళ్లు పెరిగిపోయినందున బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ అందరికీ పేదరిక నిర్మూలన సమస్యను దూరం చేసుకోవటానికి పోరాటమే ఏకైక మార్గం మరియు అందరు ఏకమై గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు రాజకీయ అధికారం సాధించుకొని ప్రణాళిక ద్వారా అన్ని సమస్యలు ముఖ్యంగా విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం మరియు అన్ని రకాల బీసీలు అభివృద్ధి చెందుటకు పోరాటం చేయాలి ఉద్యమంతో అధికారం సాధించాలి అప్పుడే మన సమస్యలు తీరగలని పేర్కొన్నారు . బిసి ఎంబీసీ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే కాకుండా బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని పేర్కొన్నారు బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిన మా వద్దకు రండి నేను అన్ని విధాల మీకు సహాయం చేస్తా అన్నారు. ఈ సమావేశంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్. కె. సాయన్న ముదిరాజ్ ,శేరిలింగంపల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు బీసీ సంక్షేమ సంఘండి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, శ్రీరామ్ సైదులు, శేర్లింగంపల్లి మహిళా అధ్యక్షురాలు లలిత రాణి, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయలక్ష్మి, ఎంఐజి అధ్యక్షురాలు సంగమ్మ, మరియు మహిళలు, అభిమానులు అందరు పాల్గొని బిపి మండల్ చిత్రపటానికి దండలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు.

# ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగాలను వివరించాలి

-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**శంఖవరం,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** ఆల్బెండజోల్ మాత్రలను మింగడం వలన కలిగే ఉపయోగాలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు, వారి తల్లులకు చెప్పాలని, మాత్రలపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సత్యప్రభ సూచించారు. "కలసి పని చేద్దాం, మంచి పోషణ ఉన్న , రక్త హీనత లేని ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం." అనే లక్ష్యంతో "జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవం" సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కుటుంబ, ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అందరికీ ఆల్బెండజోల్ నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంగళవారం నిర్వహించింది. అనుదినం వ్యక్తిగత పరిశుభ్రతను పాటించలేరనే భావనతో ముందు జాగ్రత్త చర్యగా పిల్లల కడుపులో తరచుగా ఏర్పడే పులి పురుగుల నివారణ, తద్వారా ఆయా పిల్లల్లో రక్త హీనత, ఇతర అనారోగ్య సమస్యల నివారణకు ఉద్దేశించిన ఆల్బెండజోల్ మాత్రలను ప్రతీ అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా ఉచితంగా పంపిణీ చేసారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో రాచపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1 నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ నులిపురుగుల నివారణ మాత్రలను మింగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ మాత్రలను మింగడం వలన కలిగే ఉపయోగాలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు, వారి తల్లులకు చెప్పాలని, మాత్రలపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సత్యప్రభ సూచించారు. విద్యార్థులు అందరూ పరిశుభ్రమైన వాతావరణంలో పెరగడం వలన ఆరోగ్యంగా ఉంటారని, దీనివల్ల చదువుపై శ్రద్ధ చూపుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా సరఫరా చేస్తోంది గనుక అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆమాత్రలను వేసి నులి పురుగుల బారిన పడకుండా మంచి అవగాహనతో పిల్లల్లో రక్త హీనత లేని సమాజంలో తల్లి దండ్రులు భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపు ఇచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. బాలల ఆరోగ్య సంరక్షణా బాధ్యత మనమందరం తీసుకోవాలని సభికులకు ఎమ్మెల్యే సూచించారు. వైద్యులు మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల సమస్య ప్రజారోగ్య సమస్యగా ఉంటున్నదని, ఇది శరీరంలోని పేగుల్లో ఇన్ఫెక్షన్ గురిచేసే నులిపురుగుల సమస్యని, ఇది పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపైన ప్రభావం చూపుతుందని అధికారులు పేర్కొన్నారు. పౌష్టికాహార లోపం, పిల్లల్లో నులిపురుగుల సమస్య వల్ల రక్తహీనత, బలహీన వంటి సమస్యలు ఏర్పడతాయని. ఇందుకు తప్పకుండా నులిపురుగుల నివారణ మందులను వాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిందని అధికారులు వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన ఆల్బెండజోల్ మాత్రలను నులిపురుగుల నివారణకు పిల్లలు, కౌమార దశలోని వారికి సామూహిక మందుల పంపిణీ కార్యక్రమం కింద అందజేస్తున్నా మన్నారు. జ్వరం ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడాన్ని జ్వరం తగ్గే వరకూ తాత్కాలికంగా నిలుపుదల చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల్లోనూ ఈ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ, రాచపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, ఎన్డీయే కూటమి శ్రేణులు పాల్గొన్నారు.




మంగళగిరి లో ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం వచ్చిన తెలంగాణ రాష్ట్ర సిపిఐ సీనియర్ నాయకులు వీర్ల ప్రకాష్ రావు, సిద్దిపేట సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సంగారెడ్డి జిల్లా సెక్రెటరీ జిల్లాలుద్దీన్ మరియు సిపిఐ నాయకులు నాగరాజు తదితరులు బెజవాడ కనకదుర్గమ్మ తల్లి దర్శనం చేసుకున్న చిత్రం..

-విజయవాడ,ఆగష్టు 12 (వార్తాప్రభ) :

# నేతాజీ నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

● ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి మరియు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రాలు అందజేసిన కాలనీ అధ్యక్షులు భేరి బృందం




**హైదరాబాద్, ఆగష్టు 12 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీ అభివృద్ధి కొరకై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి మరియు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నేతాజీ నగర్ కాలనీలో అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ సాయిబాబా గుడి కమిటీ హాల్ నుండి నల్లగండ్ల చెరువు నాలా వరకు లేదన్నారు. కాబట్టి తొందరగా ఆ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి మరియు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం లో పేర్కొన్నారు.. ఇంకా కాలనీలో పలు చోట్ల సిసి రోడ్లు ఓపెన్ నాలాలు భారీ వర్షాలకు శిథిలావస్థకు చేరుకున్నాయనీ, అవి తొందరగా మరమ్మత్తులు చేయించాలనీ కోరారు. కాలనీ నుండి మురుగునీరు వెళ్లడానికి అవుట్ లెట్ కూడా లేదనీ, ఔట్లెట్ కూడా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుల్మోర్ పార్క్ అధ్యక్షులు షేక్ ఖాసిం, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, జయ రెడ్డి రాధా రాణి రెడ్డి,, గంగమ్మ, చిట్టెమ్మ లాల్ రెడ్డి, మౌలానా, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొని వినతిపత్రం అందించారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు దోహదం - ఎంపీపీ తోట రవి



**కిర్లంపూడి,ఆగష్టు 12 (వార్తాప్రభ) :** నులిపురుగుల నివారణకు ఆల్బండజోల్ మాత్రలు ఎంతగానో దోహదపడతాయని కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తోట రవి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇది తోట రవి చేతుల మీదుగా ఎన్ డి డి పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్తు పాఠశాలలో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలను మింగించడమే కాకుండా, ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల ఉపయోగాలను ఎంపీపీ తోట రవి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాంబాబు నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలు 19 సంవత్సరాల లోపు పిల్లలు విధిగా వేసుకోవాలని సూచించడమే కాకుండా, నులిపురుగులు మాత్రలు వేచుకోవడం వల్ల రక్తహీనత తగ్గడమే కాకుండా, పిల్లల ఆరోగ్యం మెరుగుపడి, చదువుపై పిల్లలకు ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గెద్దనాపల్లి, వీరవరం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అభిషేక్, డాక్టర్ స్వాతి, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చిన్నబాబు, టిడిపి నాయకులు కాళ్ల వెంకటేష్, గుడాల రాంబాబు,గొల్లపల్లి సూరిబాబు, పలువురు వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188